శుక్రవారం 03.07.2026

# వాస్తవం

డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)

## తకాయిచి నా చిట్టి చెల్లెలు

### జపాన్ ప్రధానిపై మోదీ ప్రశంసలు



**న్యూఢిల్లీ, జూలై 2:** జపాన్ ప్రధాని సనాయె తకాయిచిని తన చిట్టి చెల్లెలుగా అభివర్ణించిన ప్రధాని నరేంద్ర మోదీ ఆమెను దార్శనికు రాలిగా, జనాదరణగల నాయకురాలిగా ప్రశం సించారు.గురువారం నాడిక్కడ సంయుక్త విలేకరుల సమావేశంలో మోదీ హిందీలో చేసి న ఈ వ్యాఖ్యల జపనీస్ అనువాదాన్ని ఓ టెక్ పరికరంలో అప్పటికప్పుడు విన్న తకాయి చి చిరునవ్వుతో ప్రతిస్పందించారు. హైద రాబాద్ హౌస్‌లో శిఖరాగ్ర చర్చల అనంతరం మోదీ, తకాయిచి విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ వివిధ రంగాలలో సహకా రాన్ని మరింత బలోపేతం చేయడానికి అనేక కీలకమైన కార్యక్రమాలను ఆవిష్కరించారు.

# వీబీ-జీ రామ్-జీపై న్యాయపోరాటం

## పథకం అమలు చేస్తూనే సుప్రీంకోర్టులో పోరాడుతాం

**టిమ్స్ దవాఖానల్లో 6,278 పోస్టులను భర్తీ చేస్తాం**

**మూసీ రివర్‌ఫ్రంట్ పనులకు రూ.7,345.12 కోట్లు**

**క్యాబినెట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి పొంగులేటి**

కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన వీబీ-జీ రామ్-జీ చట్టంపై న్యాయపరంగా పోరాటం చేయాలని, కొత్తచట్టంలో విధించిన నిబంధనలపై సుప్రీంకోర్టుకు వెళ్లాలని క్యాబినెట్ నిర్ణయించినట్టు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ అంశంపై గురువారం జరిగిన క్యాబినెట్ లో చర్చించింది. చట్టంలో పొందుపరిచిన నిబంధనలపై మంత్రివర్గం నిరసన తెలిపింది. ఈ కొత్త చట్టాన్ని 2026 జూలై 1 నుంచి రాష్ట్రంలో అమల్లోకి తెచ్చేందుకు జారీ చేసిన నోటిఫికేషన్‌కు మంత్రివర్గం ఆమోదం తెలిపినట్టు చెప్పారు. ఈ మేరకు క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాలను మంత్రి పొంగులేటి మీడియాకు వెల్లడించారు.



రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ స్కూల్స్, జూనియర్ కాలేజ్ ఉపాధ్యాయులకు మధ్యాహ్న భోజనం అందించాలని కేబినెట్ నిర్ణయించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ అన్నారు. విద్యార్థులతో పాటు వారికి ఈ పథకాన్ని అమలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. టీచర్లకు టిఫిన్, మధ్యాహ్న భోజనం అందించాలని మంత్రి వర్గం నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు.

**హైదరాబాద్, జూలై 2 :** కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన వీబీ-జీ రామ్-జీ చట్టంపై న్యాయపరంగా పోరాటం చేయాలని, కొత్తచట్టంలో విధించిన నిబంధనలపై సుప్రీంకోర్టుకు వెళ్లాలని క్యాబినెట్ నిర్ణయించినట్టు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ అంశంపై గురువారం జరిగిన క్యాబినెట్ లో చర్చించింది. చట్టంలో పొందుపరిచిన నిబంధనలపై మంత్రివర్గం నిరసన తెలిపింది. ఈ కొత్త చట్టాన్ని 2026 జూలై 1 నుంచి రాష్ట్రంలో అమల్లోకి తెచ్చేందుకు జారీ చేసిన నోటిఫికేషన్‌కు మంత్రివర్గం ఆమోదం తెలిపినట్టు చెప్పారు. ఈ మేరకు క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాలను మంత్రి పొంగులేటి మీడియాకు వెల్లడించారు.

### క్యాబినెట్ నిర్ణయాలు..

ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో అల్పాహారం, పాలు, మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు, లెక్చరర్లు, సిబ్బందికి కూడా వర్తింపు.టిమ్స్‌లతోపాటు సూపర్ స్పెషాలిటీ దవాఖానల్లో భారీ ఎత్తున ఉద్యోగ నియామకాలు చేపట్టాలని నిర్ణయం. సనత్‌నగర్, ఎల్‌బీ నగర్, అల్వాల్ టిమ్స్‌తోపాటు వరంగల్ సూపర్ స్పెషాలిటీ దవాఖాన లో వైద్యులు, వైద్య సిబ్బంది పోస్టులు మంజూరు చేసింది. మొత్తం 6,278 పోస్టుల మంజూరుకు ఆమోదం. ఇందు లో 1,494 రెగ్యులర్ పోస్టులు, 549 కాంట్రాక్ట్, 4,235 అవుట్‌సోర్సింగ్ పోస్టులకు అనుమతించింది.మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌లో భాగంగా ఫేజ్-1 పనులకు పాలనా అనుమతులు మంజూరు. తొలి దశలో 21 కి.మీ. పొడవున అభివృద్ధికి 7,345.12 కోట్ల విలువైన పనుల మంజూరు.వరంగల్ జిల్లా బొల్లికుంటలో నిత్యావసరాల గోదాముల నిర్మాణానికి 50 ఎకరాలు, రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం కరాలపహాడ్‌లో 10 ఎకరాలను రాష్ట్ర గిడ్డంగుల సంస్థకు మార్కెట్ రేట్ ప్రకారం కేటాయించేందుకు ఆమోదం.జవహర్ నవోదయ విద్యాలయాలకు మహబూబ్‌నగర్ జిల్లా పెద్దాయిపల్లిలో 20.18 ఎకరాలు, సూర్యాపేట జిల్లా కోదాడలో 19.12 ఎకరాల భూమిని కేటాయింపు. జగిత్యాల జిల్లా చల్‌గల్ గ్రామంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు 5 ఎకరాలు కేటాయించాలని క్యాబినెట్ నిర్ణయించింది.

## కొండా అలక



8

## నీట్, జేఈఈ ఆధారిత ప్రవేశాల్లో బోర్డు పరీక్షలకు 50% వెయిటేజీ

### విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు కేంద్రం పరిశీలనలో ప్రతిపాదన



**న్యూఢిల్లీ, జూలై 2:** వైద్య, ఇంజినీరింగ్ పరీక్షల్లో ప్రవేశం ప్రస్తుతం దేశ వ్యాప్తంగా నీట్, జేఈఈ ప్రవేశ పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగానే నిర్వహిస్తున్నారు. అయితే అడ్మిషన్ విధానంలో నీట్, జేఈఈ లాంటి ప్రవేశ పరీక్షలతో పాటు బోర్డు పరీక్ష మార్కులకూ సమానమైన ప్రాతినిధ్యం ఇవ్వాలనే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలి స్తున్నట్టు తెలిసింది. ఈ క్రమంలో బోర్డు పరీక్షల మార్కులకూ 50 శాతం వెయిటేజీ (ప్రాధ్యానం) ఇవ్వాలనే ప్రతిపాదనను కేంద్రం పరిశీలిస్తున్నది. ఏ ఒక్క పరీక్షకూ అధిక ప్రాధాన్యత ఉండరాదన్న ఉద్దేశంతో ఈ అంశాన్ని పరిశీలిస్తున్నారు. అంటే వైద్య, ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షలు అయినా, బోర్డు పరీక్షలు అయినా ఆ ఒక్క పరీక్ష ఫలితమే విద్యార్థి భవిష్యత్‌ను నిర్ణయించరాదని, తద్వారా విద్యార్థిపై ఉండే విపరీ తమైన ఒత్తిడిని తగ్గించాలని యోచిస్తున్నది. ఇటీవల సీబీఎస్ఈ 12వ తరగతి పరీ క్షలో మూల్యాంకన లోపాలు, నీట్ ప్రశ్న పత్రాల లీకేజీ వంటి అక్రమాలు వెలుగు చూసి పరీక్షా విధానం విశ్వసనీయతపై దేశ వ్యాప్తంగా చర్చకు దారితీసిన క్రమంలో ఈ ప్రతిపాదన తెరపైకి వచ్చింది. ప్రస్తుతం వైద్య, ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలు కేవలం ప్రవేశ పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగానే కల్పిస్తున్నారు. ప్రవేశ పరీక్ష లకు అర్హత సాధించడానికి విద్యార్థులు ఆయా బోర్డు పరీక్షలో నిర్ణీత శాతం మార్కులు పొందితే సరిపోతుంది.

## టెలిగ్రామ్, సిగ్నల్‌కు కూడా కేంద్రం నోటీసులు

**ఢిల్లీ:** మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌ల యూజర్‌నేమ్ ఫీచర్‌పై సందేహాలు వ్యక్తం అవుతున్న నేపథ్యంలో కేంద్రం తాజాగా టెలిగ్రామ్, సిగ్న ల్ యాప్‌లకు కూడా నోటీసులు జారీ చేసినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. నిన్న వాట్సాప్‌కు పంపిన నోటీసుల తరహాలోనే టెలిగ్రామ్, సిగ్నల్ నుంచి కేంద్రం వివరణ కోరినట్టు తెలుస్తోంది. యూజర్‌నేమ్ ఫీచర్ దుర్వినియోగం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకున్నారో వివరించాలని కేంద్రం కోరింది. యూజర్‌నేమ్ ఫీచర్‌ను త్వరలో లాంచ్ చేస్తామని వాట్సాప్ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. టెలిగ్రామ్‌లో ఇది ఇప్పటికే అందుబాటులో ఉంది. సిగ్నల్‌లో యూజర్లు తమకు కావాలనుకుంటే ఈ ఫీచర్‌ను ఎంచుకోవచ్చు. యూజర్ నేమ్‌తో వినియోగదారులు తమ ఫోన్‌నెంబర్ల అవసరం లేకుం డానే కేవలం ఐడీలను షేర్ చేసి కొత్తవారితో చాటింగ్ మొదలు పెట్టవచ్చు. యూజర్ల వ్యక్తిగత గోప్యత నిబంధనలను మరింత పటిష్ఠం చేసేం దుకు ఈ ఫీచర్‌ను తీసుకొచ్చినట్టు గతంలో ఈ మేసేజింగ్ యాప్స్ చెప్పు కొచ్చాయి. అయితే, ఈ ఫీచర్‌తో ఆన్‌లైన్ మోసాలు పెరిగే అవకాశం ఉందని కేంద్రం భావిస్తోంది. సెల బ్రిటీలు, ఇతర ప్రముఖులను పోలినట్టు ఉన్న ఐడీలతో సైబర్ నేరగాళ్లు మోసాలకు తెగబడే అవకాశం ఉందని నిపుణులు కూ డా చెబుతున్నారు.



ఈ ఫీచర్‌పై పూర్తిస్థాయి సంప్రదింపులు పూర్తయ్యే వరకూ భారత్‌లో లాంఛ్ చేయవద్దని కేంద్రం వాట్సాప్‌కు నిన్నటి నోటీసుల్లో స్పష్టం చేసింది. నోటీసులపై సమాధానం ఇచ్చేందుకు వాట్సాప్‌కు మూడు రోజుల గడువు ఇచ్చింది.

## రెండు రాష్ట్రాల్లో అస్తిత్వ సెగలు



వివరాలు...8లో..

# ఏఐ ఆధారిత తీర్పుల రద్దు

### నిపుణుల కమిటీ ఏర్పాటుకు సుప్రీంకోర్టు ఆదేశం

### న్యాయ నిర్ణయ ప్రక్రియలో ఏఐ ప్రభావంపై పరిశీలన

**న్యూఢిల్లీ, జూలై 2:** న్యాయనిర్ణయ ప్రక్రియలో కృత్రిమే మేధ (ఏఐ) ప్రభావాన్ని పరిశీలించేందుకు ఓ నిపుణుల కమిటీని ఏర్పాటుచేయాలని సుప్రీంకోర్టు బార్ కౌన్సిల్‌ను ఆదేశించింది. పలు ట్రిబ్యునళ్లు ఏఐ సృష్టించిన కల్పితమైన తీర్పులపై ఆధారపడ్డాయని కనుగొన్న తరువాత సర్వోన్నత న్యాయస్థానం ఈ నిర్ణయం తీసుకుంది. కృత్రిమ మేధపై ఆధారపడి నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్టీ), నేషనల్ కంపెనీ లా అప్పిలేట్ ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్ఏటీ) జారీచేసిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు రద్దుచేసింది. ఈ రెండు ట్రిబ్యునళ్లు ఓ దివాలా కేసుకు సంబంధించి నిర్ణయం తీసుకొనేటప్పుడు ఏఐ సృష్టించిన 'కల్పితమైన' తీర్పులపై ఆధారపడ్డాయని వ్యాఖ్యానించింది.న్యాయనిర్ణయ ప్రక్రియ, న్యాయవాదుల వృత్తిలో ఏఐ వినియోగం ద్వారా ఎదురవుతున్న సవాళ్లను పరిశీలించేందుకు ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ అలోక్ అరాధేతో కూడిన ధర్మాసనం బార్ కౌన్సిల్‌కు సూచించింది. న్యాయమూర్తులు, న్యాయవాదులకు కృత్రిమ మేధ సహకారిగా ఉన్నప్పటికీ అది మానవ తార్కిక శక్తికి ప్రత్యామ్నాయం కాబోదని బెంచ్ వ్యాఖ్యానించింది. న్యాయ నిర్ణయ ప్రక్రియ ప్రతి దశలో, పూర్తిగా, మానవ నియంత్రణలోనే ఉండాలని నొక్కిచెప్పింది. ఈ కేసులో ట్రిబ్యునల్.. కృత్రిమ మేధ ద్వారా సృష్టించిన, ఉనికిలో లేని, బోగస్, కల్పిత అంశాలపై ఆధారపడి నిర్ణయం తీసుకున్నదని తెలిపింది.అందువల్లనే న్యాయప్రక్రియ సమగ్రతను కాపాడేందుకు ఎన్‌సీఎల్‌టీ, ఎన్‌సీఎల్ఏటీ ఇచ్చిన తీర్పులను రద్దు చేస్తున్నామని స్పష్టంచేసింది. కేవలం ఓ తప్పుడు తీర్పును సరిదిద్దడానికే పరిమితం కాకుండా ఏఐ పట్ల న్యాయవ్యవస్థ వైఖరిని నిర్వచించడానికి ఈ కేసు ఒక అవకాశాన్ని కల్పిస్తున్నదని న్యాయమూర్తులు పేర్కొన్నారు. అంతకుముందు విచారణ సందర్భంగా సీనియర్ న్యాయవాది మాధవీ దివాన్ తన వాదనలు వినిపిస్తూ.. ఈ కేసులో ట్రిబ్యునళ్లు ఆరు తీర్పులపై ఆధా



రపడ్డాయని, కానీ నిజానికి అవి ఎక్కడా ఉనికిలో లేకపోగా.. న్యాయపరమైన అంశాలకు అవి ఏమాత్రం ఉపయోగపడనివి అని తెలిపారు. ఆ ఆరు తీర్పులను తాము గుర్తింపు పొందిన ఏ డాటాబేస్‌లోనూ కనుగొనలే కపోయామని వెల్లడించారు. దీంతో అవి కల్పితమైనవి లేదా ఏఐ ద్వారా సృష్టించబడిన కల్పిత ఉల్లేఖనలు అని తెలుస్తున్నదని వివరించారు.

## చావుకు, పెళ్లికి ఒకే ఫొటో వాడితే ఎలా?



06

పాత్రికేయంలో ఫొటోకున్న ప్రాముఖ్యత ఎనలేనిది. అన్ని రకాల వార్తలు, కథనాలకు ఫొటో(చిత్రం) జీవం పోస్తుంది. వార్త లేదా కథనానికి మంచి చిత్రం లేకపోతే ఆ కథనం తేలిపో తుంది.ముఖ్యంగా మానవీయ కథనాల్లో ఫొటో పాత్ర కీలకం.ఒక్క చిత్రం లక్ష ప్రశ్నలకు సమాధానంగా ఉంటుంది. ఒక్క చిత్రం కోట్లాదిమందిలో కదలిక తేగలుగుతుంది? జర్నలిజంలో ఫొటో జర్నలిస్టుల పాత్ర ఎనలేనిది.

# బండ్లగూడలో పర్యటించిన ఎంపీ రఘునందన్ రావు

### పటాన్ చెరు రైల్వే స్టేషన్, ఈఎస్ఐ క్లినిక్ స్థలాన్ని సందర్శించిన ఎంపీ



వాస్తవం : పటాన్ చెరు

పటాన్ చెరు నియోజకవర్గం జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని బండ్లగూడలో ఎంపీ రఘునందన్ రావు పర్యటించి రైల్వే భూములు, రైల్వే స్టేషన్‌ను, ఈఎస్ఐ క్లినిక్ స్థలాన్ని సందర్శించారు. జేపీ కాలనీ డివిజన్ పరిధిలో రైల్వే స్థలంలో ఇళ్లు కట్టుకున్న పేదల విజ్ఞప్తి మేరకు గురువారం ఉదయం బండ్లగూడలో ఎంపీ రఘునందన్ రావు పర్యటించారు. బండ్లగూడ పరిధిలోని దోసెన్ చెరువు వద్దనుంచి పటాన్ చెరు రైల్వే స్టేషన్ వరకు కాలినడకన పర్యటించి ప్రజలతో మాట్లాడారు. ప్రజల సమక్షం లో రైల్వే అధికారులతో మాట్లాడి వివరాలు తీసుకుని తనను కలువాలని వారిని ఆదేశించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పటాన్ చెరు వరకు ఉన్న రైల్వే వసతిని నిలిపివేసి రైల్వే ట్రాక్ తో సహా తొలగించిన నేపథ్యంలో పేదలు ఇల్లు కట్టుకున్నారని తన దృష్టికి వచ్చిందని తెలిపారు. రైల్వే స్థలంలో కట్టుకోవడం తప్పని, అయినప్పటికీ పేదలకు న్యాయం చేయాలని వారి తరఫున అధికారులను కోరడం జరిగిందని అన్నారు. త్వరలోనే రైల్వే అధికారులతో కలిసి పర్యటిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రైల్వే స్టేషన్ ను సందర్శించారు. అక్కడ ఒక ప్రైవేట్ వ్యక్తి రైల్వే ప్రహరీకి గేట్ పెట్టి రైల్వే స్టేషన్ ను కబ్జా చేసి బోర్ వేయడం చూసి ఆశ్చర్యం వ్యక్తం చేసారు.రైల్వే అధికారులకు ఫోన్ చేసి పెద్దలకు నోటీసులు ఇచ్చి స్టేషన్ కబ్జా చేసిన వారిని ఎలా ఉపేక్షించారని మండిపడ్డారు. వెంటనే ఆ కబ్జాదారుపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాత ఇఎస్ఐ క్లినిక్ స్థలాన్ని ఎంపీ సందర్శించారు.త్వరలోనే ఆ స్థలాన్ని కార్మికులకు ఉపయోగపడేలా తీర్చిదిద్దుతామని తెలిపారు. త్వరలోనే కార్మిక శాఖ అధికారులతో కలిసి వస్తామని కార్మికులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, బీజేపీ నాయకులు రాజశేఖర్, నర్సింగ్, బాధిత కుటుంబాలు పాల్గొన్నారు.



# పంటల రక్షణ కోసం ప్రాణ నష్టం తగదు

### పంట పొలాల చుట్టూ.. అక్రమ విద్యుత్ తీగలు అమర్చడం నేరం ప్రాణ నష్టం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవంటున్న ఎస్సై జి. నరేష్



వాస్తవం : మందమర్రి :

మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని రైతాంగానికి, ప్రజలకు పట్టణ ఎస్సై జి. నరేష్ కొన్ని సూచనలు చేశారు. ఇటీవలి కాలంలో కొంతమంది రైతులు తమ పంటలను అడవి జంతువులు (కోతులు, అడవి పందులు, నీలిగాళ్లు మొదలైన) వాటి నుండి తమ పంటలను రక్షించుకోవాలనే ఉద్దేశ్యంతో ..పంట పొలాల చుట్టూ అక్రమంగా విద్యుత్ (కరెంట్) తీగలను ఏర్పాటు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందన్నారు. ఇలాంటి అనాలోచిత ,చట్టవ్యతిరేక పనులు మానవ ప్రాణాలకు ఎంతో ప్రమాదకరంగా మారుతున్నాయి. పొరపాటున ఆ విద్యుత్ తీగలను తాకిన అమాయక ప్రజలు, పశువుల కాపరులు ,పొలం పనులకు వెళ్లే కూలీలు విద్యుత్ ఘాతానికి (విద్యుత్ షాక్)కు గురై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది.అడవి జంతువుల నివారణ కోసం విద్యుత్ లైన్ల నుండి నేరుగా ,అక్రమంగా కరెంట్ కనెక్షన్లు పెట్టడం చట్టప్రకారం నేరం.అక్రమ కరెంట్ తీగల వల్ల ఎవరికైనా ప్రాణ నష్టం సంభవిస్తే, సదరు భూ యజమానిపై / కనెక్షన్ పెట్టిన వ్యక్తిపై నేరపూరిత మానవహత్య కింద కేసు నమోదు చేసి, రిమాండ్‌కు , తరలిస్తామన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టం తన వంతు కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరిస్తున్నాము. ఇలాంటి అక్రమ విద్యుత్ కనెక్షన్ల గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే మందమర్రి పోలీస్ స్టేషన్‌కు గానీ లేదా డయల్ 100కి గానీ సమాచారం అందించాల్సిందిగా కోరారు.

# ప్రధాన రహదారిపై గుంతలు

### పొంచి ఉన్న పెను ప్రమాదం



వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రం బ్రాహ్మణపల్లి, ఆకెనపల్లి, పొట్యాల, ఇసంపెట్ గ్రామాల మీదుగా గోదావరిఖని నుండి ధర్మారం, జగిత్యాల, వెల్గటూర్ వైపు ఆర్టీసీ బస్సులు, ఆటోలు, బైకులపై ప్రయాణికులు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు నిత్యం ప్రయాణం కొనసాగిస్తుంటారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ప్రయాణీకులు మాట్లాడుతూ బ్రాహ్మణపల్లి, ఆకనపల్లి మధ్య ఉన్నటువంటి ప్రధాన రహదారిపై రోడ్డుపై పైపు తదివేసి నామమాత్రంగా పైన మట్టి వేయడంతో పెద్దగా గుంతలు బ్రాహ్మణపల్లి, పొట్యాల, ఇసంపేట, మద్దిర్యాల మధ్య ఉన్నటువంటి ప్రధాన రహదారిపై రంధ్రాలు పడటం, ప్రధాన రహదారిపై ఎక్కడపడితే అక్కడ తవ్వకాలతో గుంతలు ఏర్పడ్డాయి. స్థానిక ప్రజలు, దూర ప్రయాణీకులు వారి అవసరాల నిమిత్తం ప్రధాన రహదారిపై గోదావరిఖని నుండి ధర్మారం, జగిత్యాల,వెల్గటూర్, లక్సెట్టిపేట్ వైపుగా ప్రయాణం కొనసాగిస్తుంటారు. దీని ద్వారా బైకులపై వెళ్లేటప్పుడు అది మరిస్తే చాలు అదుపు తప్పి బైకులు పడిపోవడం ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు నిత్యం ఈ ప్రధాన రహ దారిపై చోటు చేసుకుంటున్నాయి. కావున సంబంధిత అధికారులు రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుకుంటున్నారు.





## మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మల తిరుపతి గౌడ్‌కు ఘన సన్మానం



వాస్తవం : గంభీరావుపేట

గంభీరావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియామకమైన నర్మల గ్రామానికి చెందిన నిమ్మల తిరుపతి గౌడ్ నీ మండల కాంగ్రెస్ నాయకులు గురువారం రోజున తెలంగాణ స్తూపం వద్ద తిరుపతి గౌడ్‌కి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి టపాసులు పేల్చి స్వీట్లు పంచి సంబరాలు జరిపి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు యెల్లె బాలకృష్ణ, దమ్ము శ్రీనివాస్ రెడ్డి,మెహమ్మద్ అక్బర్ ఖాన్, గోపగారి లక్ష్మి నారాయణ, శివంది దేవేందర్, బంగ్లా రాజు గౌడ్, అక్కపల్లి బాలయ్య, దేశెట్టి రాజ శేఖర్, టేకుమల్ల ప్రవీణ్, లక్కంపల్లి బాబు కొక్కు మల్లయ్య తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ని కలిసిన సయ్యద్ జహీర్ అహ్మద్

వాస్తవం : జూబ్లీహిల్స్



జూబ్లీహిల్స్ నియోజకవర్గం శ్రీనగర్ కాలనీ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ జహీర్ అహ్మద్ తన పుట్టిన రోజు సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుని గురువారం మర్యాదపూర్వకంగా కలి తన జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకు న్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ జహీర్ అహ్మద్‌కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జహీర్ మాట్లాడుతూ ఈ పుట్టినరోజు తనకు ప్రత్యేకమని కేటీఆర్‌తో కలిసిన ఈ రోజును ఎప్పటికీ నాకు గుర్తుండే రోజు అని అన్నారు.

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన గ్రామ సర్పంచ్

## మగ్గిడి స్వరూప- శ్రీనివాస్

**వాస్తవం : రామగుండం రూరల్**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మురుమూరు గ్రామం లో సిసి రోడ్డు, పలు అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ సర్పంచ్ మగ్గిడి స్వరూప- శ్రీనివాస్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మగ్గిడి స్వరూప -శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యంకు గురైన ముర్మూర్ గ్రామం లో నూతనంగా గెలుపొందిన మన సర్పంచ్ మగ్గిడి స్వరూప – శ్రీనివాస్ అభివృద్ధికి నోచుకోని మన గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ పాలన లో తన మార్పు ను చూపిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. గెలిచిన రోజు నుండి నేటి వరకు నిరంతరంప్రజాసంక్షేమ పథకాలను ప్రజలకు అందాలని పరితపిస్తూ అనేక కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఆర్ ఒ ప్లాంట్ రిపేర్,వాటర్ ట్యాంక్ దగ్గర ఉన్న చెట్లను తొలగించడం,శానిటేషన్ నిర్వహణ,ముఖ్యంగా ప్రధాన రోడ్ లో లైట్లు లేనందున ప్రజలు ప్రమాదాలకు గురై పలువురు తమ ప్రాణాలను కోల్పోయారు.ఇలాంటి పరిస్థితులను



గమనించిన సర్పంచ్ లైట్లను అమర్చి వెలుగులు నింపారు. అదేవిధంగా కబ్జాకు గురి అయిన శ్మశాన వాటిక భూమినీ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చొరవ తో ఆ స్థలాన్ని కబ్జా కోరల నుండి విముక్తి చేసారు.ప్రజా పాలన లో భాగంగా ఊర పోచమ్మ ఆలయం వద్ద 5 లక్షల ఎన్ ఆర్ ఇజీ ఎస్ నిధుల తో సిసి రోడ్ నిర్మాణం కొరకు గ్రామ సర్పంచ్ మగ్గిడి స్వరూప- శ్రీనివాస్ కొబ్బరి కాయ కొట్టి పనులు ప్రారంభించా రు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మగ్గిడి స్వరూప- శ్రీని వాస్, వార్డు సభ్యులు,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# చర్ల గడ్డపై 'శబరి' అడుగు

**తెలంగాణలోనే తొలి గిరిజన బాలికల నిలయం ప్రారంభం**

**సంకల్పం ఉంటే సాధ్యమేనని నిరూపించాం**

**రామచంద్రయ్య। కోటితో కొత్త భవనం: దాతల భారీ విరాళం**

**వాస్తవం : చర్ల**

గిరిజన వికాసమే లక్ష్యంగా చర్లలో సరికొత్త అధ్యాయం మొదలైంది.వనవాసీ కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో తెలంగాణలోనే మొట్టమొదటి 'శబరి బాలికా నిలయం' గురువారం లాంఛనంగా ప్రారంభమైంది. అఖిల భారత ప్రశిక్షణ సదస్యులు కొరివింజ రామచంద్రయ్య చేతుల మీదుగా నిలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 254 నిలయాలు నడుపుతున్నామని, ఇందులో 206 బాలుర, 48 బాలికల నిలయాలు ఉన్నాయని తెలిపారు. తెలంగాణలో మొదటి బాలికా నిలయం చర్లలో ఏర్పాటు కా వడం గర్వకారణమన్నారు. ఇప్పటికే ఇక్కడ కొమరం భీం బాలుర నిలయం విజయవంతంగా నడుస్తోందని, శ్రీరాముడి భక్తురాలు శబరి పేరిట బాలికా నిలయం ఏర్పాటు చేయడం శుభపరిణామమని పేర్కొన్నారు. దాతలు జవ్వాది కోదండ రాంబాబు-సుమతి రామ్ దంపతులు ఇచ్చిన భూమిలో రూ.




కోటి వ్యయంతో త్వరలో కొత్త భవనం నిర్మిస్తామని ప్రకటించారు.అప్పటి వరకు వారి నివాసంలోనే నిలయం కొనసాగుతుందన్నారు.గిరిజన వికాసానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, సమాజ హిత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భద్రాద్రి జిల్లా గిరిజనుల అభ్యున్నతికి విద్యార్థి నిలయాలు, ఏకోపాధ్యాయ పాఠశాలలు, వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైసర్ల శంకర్, పెద్దాడ ఆశాలత, కోరం సూర్యనారాయణ, తాటి పాపారావు, మల్లాది సుబ్రహ్మణ్యం, గొంది శోభన్‌బాబు, జవ్వాది మురళీకృష్ణ సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు

# శాంక్షన్ అయ్యిందే తప్ప పని మొదలవ్వలే

**రైస్‌మిల్ వీధి రోడ్డుపై సర్పంచ్ గర్జన**

**గుంతలమయం, బురదమయం.. జనం పడుతున్న పాట్లు ఎన్నాళ్లు**

**సర్పంచ్ గుగులోత్ మంగ ఫైర్**

**చర్ల : వాస్తవం**

ప్రభుత్వం శాంక్షన్ చేసి చేతులు దులిపేసుకుంది, అధికారులు మాత్రం పనులు మొదలుపెట్టకుండా ఆలస్యం చేస్తున్నారు.దీంతో చర్ల లింగాపురం పంచాయతీ రైస్‌మిల్ వీధి ప్రజలు నరకం చూస్తున్నారు. రైస్‌మిల్ వీధి రోడ్డుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసి నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభం కాకపోవడంపై సర్పంచ్ గుగులోత్ మంగ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.సంవత్సరాలుగా దెబ్బతిన్న ఈ రోడ్డుపై గ్రామస్థులు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆమె మండిపడ్డారు.వర్షాకాలం వస్తే చాలు బురద, గుంతలతో రాకపోకలు నరకప్రాయంగా మారుతున్నాయని తెలిపారు. మంజూరైన



పనులను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ప్రారంభించాలని అధికారులను డిమాండ్ చేశారు. గ్రామ ప్రజల కష్టాలు తీర్చి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు

# రోడ్డుపైనే కేబుల్ వైర్లు




**వాస్తవం : గోదావరిఖని**

రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని సుందరీ కరణ చేస్తున్న తరుణంలో కొన్ని అడ్డంకులు ఎదురవుతున్నాయి ఎమ్మెల్యే మేయర్ కార్పొరేషన్ కమిషనర్ సూచనలు కూడా ఎల్లచేయడం లేదు రోడ్డుపైనే కేబుల్స్ విచ్చలవిడిగా వదిలీయడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు గత వారం రోజులుగా మేదర్ బస్తీలో కేబుల్స్ రోడ్డుపై పడి ఉన్నాయి అటుపై వెళ్తున్న అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులు గాని, స్థానిక కార్పొరేటర్ గాని పట్టించుకోకపోవడంతో ఇక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు ప్రమాదాలకు గురవుతున్నారు ఇప్పటికైనా స్థానిక కార్పొరేటర్ మేయర్ స్పందించి ప్రమాదాలకు గురికాకుండా కేబుల్స్‌ని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**వాస్తవం : సిరిసిల్ల**

సిరిసిల్ల పట్టణంలోని కార్గిల్ లేక్ ప్రాంతంలోని చెరువులో గురువారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభమైంది. వయస్సు 30-40 వయస్సు ఉంటుందని అంచనా. మృతదేహానికి పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు, మృతదేహన్ని మార్చరీలో భద్రపరచినట్లు,ఆచూకీ తెలిసే సమాచారం అందించాలని పట్టణ పోలీసులు కోరారు.

**పార్టీ బలోపేతమే నా లక్ష్యం**

# మహాదేవుని శ్రీనివాస్

**వాస్తవం : మద్దూరు**



కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మహాదేవుని శ్రీనివాస్ మరోసారి నియమితులయ్యారు.తన నియమకానికి సహకరించిన నాయకులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,జిల్లా అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి,టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మరియు మండల కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం.రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం.ప్రజా సమస్యల పరిష్కారానికి,కార్యకర్తల సంక్షేమానికి నిరంతరం అందుబాటులో ఉంటూ కృషి చేస్తానన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడి ఎన్నిక

**వాస్తవం : నేరేడుచర్ల**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నేరేడుచర్ల అధ్యక్షులుగా కొప్పుల రాంరెడ్డి బాధ్యతలు స్వీకరించారు.అనంతరం అధ్యక్షుడును,డైరెక్టర్లు రైతులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి ,మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ళ సురేష్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి డాక్టర్ జావేద్,పత్తేపురం సర్పంచి కోనుగంటి సూజాత సోమిరెడ్డి, సంఘ డైరెక్టర్లు దేవులపల్లి శంకరాచారి,వేముల జయమ్మ ఫ్రాన్సిస్,నూకల వెంకట్ రెడ్డి సఫావత్ భీక్యా, కుసుమ శేఖర్ రెడ్డి,నాయకులు సంకలమద్ది లీలా మాన్స రెడ్డి, కోణతం వెంకట్ రెడ్డి,నూకల రాంరెడ్డి, వెంకట్ రెడ్డి, మురళీధర్ రెడ్డి,.సైదిరెడ్డి, గోపాల్,మధుకర్ రెడ్డి, మల్లారెడ్డి, సుందర్



రెడ్డి,వెంకటయ్య, వెంకట్ రెడ్డి, వెంకట్ రెడ్డి,అచ్చిరెడ్డి, మహేష్ తదితరులు, పాల్గొన్నారు.

# అమీన్‌పూర్‌లో 34.5 కిలోల గంజాయి పట్టివేత

**వాస్తవం : అమీన్ పూర్**

అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 34.5 కిలోల ఎండు గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ముఠాను పోలీసులు గుర్తించి భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ఇద్దరిని అరెస్ట్ చేయగా, మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. స్పెషల్ ఆపరేషన్ టీమ్ కుత్బుల్లాపూర్, అమీన్‌పూర్ పోలీసులు సంయుక్తంగా విశ్వసనీయ సమాచారం మేరకు ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్డుపై బుధవారం వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒడిశా రాష్ట్రానికి చెందిన ూణ30ూా7774 నంబర్ గల బొలెరో పికప్ వాహనాన్ని తనిఖీ చేయగా,చేపల డబ్బాల కింద రెండు మూటల్లో తరలిస్తున్న 34.5 కిలోల ఎండు గంజాయి బయటపడింది. పోలీసులు ఒడిశా రాష్ట్రం మల్కన్‌గిరి జిల్లాకు చెందిన సుమిత్ బిపారి (25), బాబుల్ మండల్ (29)లను అదుపులోకి తీసుకున్నారు.మరో నిందితుడు సూక్‌దేవ్ సింగ్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితుల వద్ద నుంచి 34.5 కిలోల ఎండు గంజాయి, బొలెరో పికప్ వాహనం, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.నిందితులపై ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు అమీన్‌పూర్ సీఐ నరేష్ తెలిపారు. పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని,ఈ కేసుకు సంబంధించి ఒడిశా, మహారాష్ట్ర రాష్ట్రాల్లోనూ విచారణ చేపట్టనున్నట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని సీఐ నరేష్ పేర్కొన్నారు. ఇప్పటివరకు అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయికి సంబంధించిన 10 కేసులు నమోదు చేసి, 22 మందిని అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, ఇటువంటి నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ విజయ్‌రావు, ఎస్‌వోటీ కు



త్బుల్లాపూర్ ఇన్‌స్పెక్టర్ శ్యామ్‌సుందర్ రెడ్డి, ఎస్ఐ రాజేష్, పోలీసు సిబ్బంది దస్తప్ప, మహేందర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత షూస్,నోట్‌బుక్స్ పంపిణీ

**లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అందజేసిన**

**అట్టేపల్లి రాం ప్రభు**

**వాస్తవం : శేర్లింగంపల్లి**

మియాపూర్ పరిధిలోని లిలిస్టాలిన్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రాం ప్రభులి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా షూస్, నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ,పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. సమాజ సేవే ధ్యేయంగా అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్య, వైద్యం, అన్నదానం, పర్యావరణ పరిరక్షణ, దోమల నివారణ, ఉచిత వైద్య శిబిరాలు వంటి అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అట్టేపల్లి పురుషోత్తం, శ్రీరాములు, శ్రీహరి, శేర్లింగంపల్లి నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ మాజీ అధ్యక్షు



రాలు చంద్రిక ప్రసాద్, శోభారాణి, ఏం పి పి స్కూల్ ప్రిన్సిపాల్ ఎల్లయ్య, టి. నాగేశ్వర్, తిరుపతమ్మ, సుష్మిత, ఏ ఏ పి సి చైర్మన్ భాగ్యమ్మ,మోహన్,సాయిగాడ్,శ్రీను,రామ్ రెడ్డి,టి. ప్రదీప్,శ్రీశైలం,శేఖర్,హనుమంతు,తరుణ్,నవీన్,పీ.శ్రీను, రాజు,లావణ్య,అలాగే ఏ అర్ పి టీమ్ సభ్యులు,అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు."విద్యార్థుల అభ్యున్నతే సమాజ అభివృద్ధికి పునాది" అనే సంకల్పంతో అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ భవిష్యత్తులో కూడా ప్రజా సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించనుందని నిర్వాహకులు తెలిపారు.

**మోత్కూర్ చేనేత సహకార సంఘంలో**

## మొదలైన నామినేషన్ ప్రక్రియ



**వాస్తవం : మోత్కూర్**

మోత్కూర్ చేనేత సహకార సంఘంలో జూలై 10 వ తారీకు జరిగే ఎన్నికలలో భాగంగా గురువారం రోజున స్థానిక చేనేత సహకార సంఘ భవనంలో 9 మంది డైరెక్టర్ల స్థానాలకు జనరల్ స్థానానికి 7 మంది డైరెక్టర్ల గాను 17 మంది డైరెక్టర్లుగా లేడీస్ రిజర్వేషన్ రెండు స్థానాలకు నలుగురు లేడీస్ డైరెక్టర్లుగా మొత్తం 21 మంది మొదటి రోజు నామినేషన్లు వేయడం జరిగినదని ఎన్నికల అధికారి సయ్యద్ సుజాత్ అలీ ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం మేనేజర్ వేముల నరసయ్య దోర్నగోపయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 10న జరుగు విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

**ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు వేముల నాగరాజు**

**వాస్తవం : మోత్కూర్**

మోత్కూర్ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, విద్య హక్కును పరిరక్షించాలని కోరుతూ ఈనెల 10వ తేదీన ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో నిర్వహించే విద్యాసంస్థల బంద్‌ను విద్యార్థులు, యువజనులు, ప్రజాసంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన ఎస్.ఎఫ్.ఐ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు వేముల.నాగరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మోత్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన ఆయన విద్యార్థులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో విద్యార్థులు తీవ్రమైన మౌలిక సదుపాయాల కొరతతో పాటు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులకు ప్రభుత్వం అందించాల్సిన స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు నెలల తరబడి విడుదల కాకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువును కొనసాగించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. "స్కాలర్షిప్ బిక్ష కాదు. విద్యార్థుల హక్కు" అని పేర్కొంటూ ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, మోత్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాలురకు మరుగుదొడ్లు నిర్మించాలని, తాగునీరు, ఫర్నిచర్, విద్యుత్, తరగతి గదులు తదితర మౌలిక సదుపాయాలను కల్పించాలని కో





రారు గ్రామీణప్రాంతాల నుండి మోత్కూర్ మండల కేంద్రానికి చదువుకోడానికి వచ్చే విద్యార్థుల కోసం అనుకూల సమయాల్లో ఆర్టీసీ బస్సులను నడపాలని, విద్యార్థుల భద్రత దృష్ట్యా కళాశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విద్యార్థుల హక్కుల సాధన కోసం చేపడుతున్న ఈ ఉద్యమంలో భాగంగా ఈనెల 10వ తేదీన నిర్వహించే విద్యాసంస్థల బంద్‌లో ప్రతి విద్యార్థి స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని వేముల నాగరాజు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ మోత్కూర్ మండల నాయకులు రోహిత్,చరణ్ అనిల్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**సింగూర్ కట్ట పనులు పరిశీలించిన**

## మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

**పనులు సత్వరం పూర్తి చేయాలనీ డిమాండ్**

**వాస్తవం : అందోల్**



అందోల్ నియోజకవర్గంలోని సింగూర్ ప్రాజెక్టు కట్ట పను లను అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ గురువారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగూరు కట్ట పనులు ఇప్పట్లో పూర్తి చేసేటట్టు లేరని ఈసారి కూడా రైతులకు మొండి చేయిస్తారని ఆయన మండిపడ్డారు. కట్ట ఒక దగ్గర పగిలితే వారు ఇంకొక దగ్గర నుండి గ్రావేట్ పనులు చేస్తున్నారని కట్ట డామేజ్ అయిన చోటనే చేసి ఉంటే ఈపాటికి పనులు పూర్తయ్యేవని ఎలాగో లా జాప్యం చేస్తూ రైతులకు ఈసారి కూడా నీళ్లు వదలరణి ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాగోలా కాంట్రాక్టర్లను పెంచు తారో లేబర్ ను పెంచుతా రో తెలియదు కానీ యు ద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి మా రైతులకు నీరు అం దించాలని ఆయన డిమాండ్ చేశారు. సంవత్సరము నుంచి చేస్తున్న పనులు నేటికీ పూర్తిగా కాకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏదేమైనా త్వరిత గతి నా పూర్తి చేయాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నా రు. ఆయన వెంట టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాచర్ల విజ యకుమార్ బస్వాపూర్ సర్పంచ్ కృష్ణయ్య, టిఆర్ఎస్ నా యకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నారి ప్రకృతి బ్లెస్సికి రాష్ట్రస్థాయి పద్మశ్రీ వనజీవి హరిత అవార్డు

**వాస్తవం : కోనరావుపేట**

పర్యావరణ పరిరక్షణ సందేశంతో పద్మశ్రీ దరిపల్లి రామయ్య జీవితం ఆధారంగా రూపొందించిన ఫిలిం వనజీవి రామయ్య బ్రహ్మాజీ లీడ్ రోల్ నటించగా నంది అవార్డు గ్రహీత వేము గంటి దర్శకత్వం వహించారు నిడిగొండ నరేష్ కుమార్ ప్రజాప్రతి నిర్మించారు. గద్దర్ అవార్డుతో ఉత్తమ లఘు చిత్రాల విభాగంలో ఎంపికైన ఈ చిత్రాన్ని త్వరలో పాన్ ఇండియా ఫీచర్ గా తీసుకురాబోతున్నారు. రామయ్య 90వ జయంతి సందర్భంగా గురువారం ఈ మూవీ టీమ్.వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ప్రసాద్ ల్యాబ్,వనజీవి అవార్డు పురస్కార మహోత్సవం నిర్వహించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన పర్యావరణ పరిరక్షణ ప్రకృతి ప్రేమికురాలు చిన్నారి ప్రకృతి బ్లెస్సికి రాష్ట్రస్థాయి వనజీవి హరిత అవార్డును తెలంగాణ అటవీ శాఖ ప్రధాన అటవీ సంరక్షణ అధికారి వినయ్ కుమార్ చేతుల మీదుగా ప్రసాద్ ల్యాబ్‌లో వనజీవి హరిత అవార్డుతో ఘనంగా సత్కరించారు.వనజీవి జీవిత చరిత్ర సినిమాను డైరెక్టర్ వేముగంటి, మ్యూజిక్ డైరెక్టర్ బల్లెపల్లి మోహన్, నిర్మాత నిడిగొండ నరేష్ ప్రజాపతి చిత్రాన్ని నిర్మిస్తున్నారు, ఈ సినిమాను పాన్ ఇండియా ఫీచర్ ఫిల్మ్ గా ఆరు భాషలలో రూపొందిస్తున్నారు.ప్రకృతి బ్లెస్సి సిరిసిల్ల జిల్లా బదనపల్లి గురుకులంలో ఏడవ తరగతి చదువుతుంది.పర్యావరణ ప్రేమికురాలు కావడంతో తన మూడు సంవత్సరాల వయసు నుండి తొమ్మిది సంవత్సరాలుగా చెట్ల కింద రాలిన విత్తనాలను సేకరిస్తూ ప్రకృతిని పరివర్ధాన్ని కాపాడాలని లక్ష్యంతో విత్తనాలను సేకరించి విత్తన బంతులుగా చేసి అడవికి అందించింది,తొమ్మిది సంవత్సరాలుగా 2 లక్షల 50 వేలకు పైగా విత్తన బంతులను తయారుచేసి తన తండ్రి ప్రకృతి ప్రకాష్ ద్వారా డ్రోన్ సహాయంతో అడవుల్లో విత్తనాలను విత్తన బంతులను అడవుల్లో వేయించింది. వరల్డ్ లోనే చిన్న వయస్సు లలో మొదటగా 2017 సంవత్సరంలో ప్రకృతి కోసం అడుగులు వేసిన చిన్నారి ప్రకృతి బ్లెస్సి కృషిని గుర్తించి వనజీవి సినిమాలో డైరెక్టర్ వేముకంటి మ్యూజిక్ డైరెక్టర్ బల్లెపల్లి మోహన్ అవకాశం కల్పించారు,వనజీవి రామయ్య పాత్రలో సినీ నటుడు బ్రహ్మాజీతో కలిసి నటించింది.బ్లెసికి అవార్డును అందించిన అనంతరంతెలంగాణ అటవీశాఖ అధికారి వినయ్ కుమార్ మాట్లాడుతూ...ప్రకృతి మరియు అడవుల సంరక్షణ కోసం మూడు సంవత్సరాల వయసు నుండే చిన్న వయసు అయినప్పటికీ పెద్ద సంకల్పంతో పచ్చని ప్రకృతి కోసం అడుగులు వేయడం, తరతరాలకు పచ్చని ప్రకృతిని అందివ్వడం ప్రపంచం గర్వించదగ్గ విషయం అన్నారు,ప్రకృతి బ్లెస్సి పర్యావరణం పై చూపిన ప్రేమ హిమాలయమంతా ఎత్తైనది అన్నారు.ఈ చిన్నారి చేతులతో వేసే ప్రతి విత్తనం భావి తరతరాలకు భవిష్యత్తు అని ఎందరో చిన్నారులకు ప్రకృతి బ్లెస్సి ఆదర్శమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో దర్శకుడు వేముగంటి, నటి నాగరాణి,సంగీత దర్శకుడు బల్లేపల్లి మోహన్, పర్యావరణ పరిరక్షణ ప్రేమికులు దుద్దుర్ల సత్యనారాయణ,సినీ గే రచయిత మల్లిక్ తేజ,పర్యావరణ పరిరక్షణ ప్రతినిధులు పాల్గొన్నారు.





## మహిళా సాధకారితే లక్ష్యంగా

# మండేపల్లిలో మహిళా గ్రామ సభ

**వాస్తవం : తంగళ్ళపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పైలెట్ ప్రాజెక్టు కింద 5 గ్రామ పంచాయతీ లను ఎంపిక చేయగా గురువారం రోజున మండెపల్లి గ్రామంలోని సర్పంచ్ గాధగోని సాగర్ అధ్యక్షతన మహిళా గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ మహిళా సాధికారిత విద్యా, ఉపాధి, నిర్ణయాలలో సమాన భాగస్వామ్యం స్త్రీ, పురుష,బేధ భావ నిర్మూలన, సామాజిక, ఆర్థిక, రాజకీయ, స్వావలంబన దిశగా మహిళల అభివృద్ధి కోసం ఇట్టి మహిళా సభ నిర్వహించుకొని గ్రామంలో మహిళల అభివృద్ధి కోసం బాటలు వేస్తామని తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద మన గ్రామాన్ని ఎంపిక చేసి ఇట్టి మహిళా సభ నిర్వహించుకోవడం హర్షనీయమని తెలిపారు. అనంతరం బాలసభ నిర్వహించి పిల్లల సమస్యలు తెలుసుకోవడం జరిగిందని అన్నారు. విద్యార్థులు బాగా చది వి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారికి పలు సూచనలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాధగోని సాగర్ ఉపసర్పంచ్ ఆస సందీప్ వార్డ్ సభ్యులు అమరగొండ ప్రభుదాసు,కడారి ప్రతాపరెడ్డి,పెద్ది రేవతి, బండి రేణుక,యాస శ్రీవాణి,పెద్ది మల్లమ్మ,తిమ్మానగరం దేవదాస్, కొమ్మెట మల్లేశం,కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు ధర్మారెడ్డి హారిక,కార్యదర్శి ముదం ప్రశాంత్,కారోబార్ దుర్మట్ల లచ్చిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ కొమ్మెట దేవయ్య,వివో అధ్యక్షురాలు విజయ,హరిత,శ్రీనువాస్,మహిళలు,గ్రామస్తులుపాల్గొన్నారు



# తల్లి ప్రేమకు హద్దులు లేవు



**వాస్తవం తంగళ్ళపల్లి**

తల్లి ప్రేమకు హద్దులు లేవని,అది మనుషులకే కాదు మూగ జీవాలకూ ఒకేలా ఉంటుందని గుర్తు చేసే హృదయ విదారక ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాలో చోటుచేసుకుంది.తంగళ్లపల్లి మండలం గండిలచ్చపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ తల్లి కోతి ప్రాణాలు కోల్పోయింది.అయితే తన తల్లి మరణించిందనే విషయం తెలియని పసి కోతి మాత్రం ఆమె శరీరాన్ని గట్టిగా హత్తుకుని ఒడిలోనే నిద్రపోయిన దృశ్యం అక్కడున్న ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించింది.తల్లి ఒడిలోనే తనకు రక్షణ ఉందన్న అమాయక నమ్మకంతో ఉన్న ఆ చిన్నారి కోతి దృశ్యం మానవత్వాన్ని తట్టి లేపింది. ఈ ఘటనను చూసిన స్థానికులు తల్లి--బిడ్డల బంధానికి ఇదే నిదర్శనమంటూ భావోద్వేగానికి గురయ్యారు.ప్రస్తుతం ఈ హృదయాన్ని కదిలించే దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారి, వేలాది మంది నెటిజన్లను భావోద్వేగానికి గురిచేస్తున్నాయి.

# రుణాల లక్ష్యం చేరాలి..ఉపాధికి చేయుతనివ్వాలి

## కలెక్టర్ గరిమ అగ్రవాల్

**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని బ్యాంకులు తమకు కేటాయించిన లక్ష్యం మేరకు రుణాలు ఇవ్వాలని, ఉపాధి రంగానికి చేయుతను ఇవ్వాలని డిస్ట్రిక్ట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ చైర్ పర్సన్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ,డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ బ్యాంకర్ల సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో గురువారం నిర్వహించారు.ముందుగా వ్యవసాయ, గృహ, విద్య రుణాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ స్వయం ఉపాధి పథకాలు, మహిళా సంఘాలకు రుణాల పంపిణీ, పీఎంఈజీపీ,పీఎంఎఫ్ఎంఈ, స్వానిధి, శ్రీ నిధి, అమలు, పురోగతి, వివిధ రంగాల అసంఘటిత కార్మికులకు బీమాపై బ్యాంకుల వారీగా సమీక్ష చేశారు. జిల్లా వార్షిక రుణ ప్రణాళిక విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ...జిల్లాలోని బ్యాంకులు తమకు కేటాయించిన లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు. వ్యవసాయ, విద్య, స్వయం ఉపాధి రుణాలు 100 శాతం పూర్తి చేయాలని సూచించారు.ఇండ్ల నిర్మాణాలకు రుణం ఇవ్వాలని ఆదేశించారు.ఆర్ సేఠీ శిక్షణ కేంద్రంలో కుట్టు శిక్షణ, డ్రైవింగ్, మార్కెట్ డిమాండ్ ఉన్న కోర్సులలో శిక్షణ ఇచ్చేలా ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. శిక్షణ పూర్తైన వారు స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా బ్యాంకర్లు తోడ్పాటు అందించాలని ఆదేశించారు. ఈసమావేశంలో ఎల్ డీ ఎం మల్లికార్జున రావు, ఆర్బీఐ ఏజీఎం గోరేఖర్, నాబార్డ్ డీ డీ ఎం దిలీప్, లీడ్ బ్యాంక్ రీజినల్ హెడ్ నటరాజ్, ఎస్ బీ ఐ ఆర్ ఎం పద్మజ, టీ జీ బీ ఆర్ ఎం రాజా నరేంద్ర, ఆయా బ్యాంకుల ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ జిల్లా కన్వీనర్‌గా

# చేపూరి సత్యనారాయణ ఎన్నిక

**వాస్తవం : గంభీరావుపేట**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచందర్ రావు ఆదేశాల మేరకు, బీజేపీ రాష్ట్ర ఎండోమెంట్ (ధార్మిక) సెల్ కన్వీనర్ అన్నవజ్జుల సూర్యప్రకాష్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఎండోమెంట్ (ధార్మిక) సెల్ కమిటీని నియమించారు.ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్‌గా చేపూరి సత్యనారాయణ, కో-కన్వీనర్‌గా బొమ్మిడి స్వామి,జాయింట్ కన్వీనర్‌లుగా చింతపల్లి వెంకటేశ్వర్ రావు, గొట్టె రామచంద్రం లను నియమించారు.ఈ నియామకాలను రాష్ట్ర ఎండో మెంట్ (ధార్మిక) సెల్ జాయింట్ కన్వీనర్ భోగ రవి కుమార్, బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపి ని మర్యాదపూ ర్వకంగా కలిసి అధికా రికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనం గా నియమితులైన నాయకులకు జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి శుభాకాంక్షలు తెలియ జేస్తూ, పార్టీ బలోపేతానికి, ధార్మిక కార్యక్రమాల సమన్వయానికి అంకి తభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు.

# చావుకు, పెళ్లికి ఒకే ఫొటో వాడితే ఎలా?

**పత్రికా ప్రకటనలకు ఫొటోలు వాడొచ్చా?**

..............................

కె.ఆర్ 'శైలి' పాత్రికేయ పాఠశాల
పాఠం :03.07.2026

..............................

పాత్రికేయంలో ఫొటోకున్న ప్రాముఖ్యత ఎనలేనిది. అన్ని రకాల వార్తలు, కథనాలకు ఫొటో(చిత్రం) జీవం పోస్తుంది. వార్త లేదా కథనానికి మంచి చిత్రం లేకపోతే ఆ కథనం తేలిపోతుంది.ముఖ్యంగా మానవీయ కథనాల్లో ఫొటో పాత్ర కీలకం.ఒక్క చిత్రం లక్ష ప్రశ్నలకు సమాధానంగా ఉంటుంది. ఒక్క చిత్రం కోట్లాదిమందిలో కదలిక తేగలుగుతుంది? జర్నలిజంలో ఫొటో జర్నలిస్టుల పాత్ర ఎనలేనిది. ఆయా మీడియాలకు ఫుల్‌టైమ్ ఫొటో జర్నలిస్టులుంటారు. రోజు వారి కార్యక్రమాలతోపాటు సమాజంలో మమేకమయ్యే సమయంలో తమ కళ్లకు కన్పించే వింతలు విశేషాలతో పాటు బతుకు చిత్రాలను ఫొటో జర్నలిస్టులు తమ కెమారాలతో దృశ్యాన్ని క్లిక్‌మన్పిస్తారు.అయితే తాజా వార్తలకు ఎలాంటి ఫొటో వాడాలి? ప్రెస్ మీట్లకు ఎలాంటి ఫొటో వాడాలి? కథనాలకు ఎలాంటి ఫొటోలు వాడాలనే అంశం మీద పాత్రికేయులకు స్పష్టమైన అవగాహన ఉండాలి. విలేకరి ఎంత మంచి కథనం రాసినా..మంచి ఫొటో లేకపోతే ఆ కథనం పాఠకాదరణను అందుకోదు. అలాగే సందర్భోచితంగా ఫొటో వాడకం ముఖ్యం.

**ఉదాహరణకు:** 'భారీ వర్షాలతో ఏటూరునాగారం వద్ద ఉగ్రరూపం దాల్చిన గోదావరి' అనే వార్తకు ప్రాధాన్యత ఇవ్వాల్సి వచ్చినప్పుడు ఆ వార్తకు తాజాగా చిత్రీకరించిన ఫొటోనే గుండెవంటిది. ఎందుకంటే వార్త కన్నా అక్కడ ఫొటోనే పాఠకులు ఎక్కువగా చూస్తారు. ఇక్కడ పాఠకులను ఆకర్శించేది ఫొటో మాత్రమే. సహజంగా వరదలు, వానలు, ప్రమాదాలు, వింతలు,విశేషాలు ఇలా అనేక విషయాల్లో ఫొటోనే అతిముఖ్యమైనది. మరి మనం పైన చెప్పుకున్న ఏటూరు నాగారం వద్ద ఉగ్రరూపం దాల్చిన గోదావరో లేక భద్రాచలం వద్ద పరవళ్లు తొక్కుతున్న గోదావరి అనే వార్తలకు తాజా..తాజా ఫోటోలు మాత్రమే ఉండాలి. అప్పుడే ఆ వార్తకు పాఠకాదరణ దక్కుతుంది. అదేవిధంగా ఒక రెండు రోజుల తర్వాత ఏటూరు నాగారం వద్ద తగ్గుముఖం పట్టిన గోదావరి వరద అనే వార్త రాయాల్సి వస్తే అక్కడ కూడా ఫొటోనే ముఖ్యమైనది. ఈ వార్తకు పాత ఫొటో వాడతానంటే కుదరదు. ఎందుకంటే వరద తగ్గి గోదావరి ఉగ్రరూపం తగ్గిందనే విషయాన్ని తాజా ఫొటోని చూసే పాఠకుడు విశ్వసిస్తాడు. అయితే చాలామంది ఉగ్రరూపం దాల్చిన గోదావరికి, తగ్గుముఖం పట్టిన గోదావరికి ఒకటే ఫొటో వాడుతున్నారు. ఇది సరియైన విధానం కాదు. ఉగ్ర రూపం దాల్చిన గోదావరిని పాఠకులు ఫొటో ద్వారా చూడాలనుకుంటాడు. తగ్గుముఖం పట్టిన గోదావరిని కూడా తాజా ఫొటో ద్వారా నిర్ధారించుకుంటాడు. మరి అలాంటప్పుడు గోదావరి ఉగ్రరూపానికి, తగ్గు ముఖానికి ఒకటే ఫొటో వాడటం సమంజసం కాదు. ఉదాహరణకు కొన్ని సంవత్సరాల క్రితం ఓ ప్రముఖ దినపత్రికలో పనిచేసే సందర్భంలో భద్రాచలం విలేకరి ఉగ్రరూపం దాల్చిన గోదావరి అనే శీర్షిక మీద వార్త పంపించారు. దానికి సంబంధించిన తాజా ఫొటో కూడా డెస్క్‌కి పంపించారు. ఆ వార్తకు ప్రాధాన్యత ఇచ్చి జిల్లా అనుబంధంలో బ్యానర్ వార్తగా వేశారు. అయితే ఒక రోజు తర్వాత భద్రాచలం వద్ద తగ్గుముఖం పట్టిన గోదావరి అనే వార్తను పంపించి తాజా ఫొటో పంపించకుండా నిర్లక్ష్యం వహించాడు. ఈ విషయం డెస్క్ సభ్యులు సంబంధిత విలేకరిని ఫోన్ ద్వారా ఫొటో విషయం అడగగా అంతకుముందు ఉగ్రరూపం దాల్చిన గోదావరి అనే వార్తకు సంబంధించిన ఫొటోనే ఈ వార్తకు కూడా వాడుకోగలరు అని చెప్పాడు. దీంతో వార్తకు ప్రాణమైన ఫొటో లేకపోవడంతో ఆ వార్తకు ప్రాధాన్యత లేకుండాపోయి ప్రచురితం చేయలేదు. అయితే గతంలో ప్రాధాన్యత ఇచ్చి ఇప్పుడు ఈ వార్తను ఎందుకు ప్రచురించలేదని సంబంధిత విలేకరి పత్రికా ప్రధాన కార్యాలయంకి ఫిర్యాదు చేయగా ఈ వార్తకు ఫొటో లేని కారణంగా వార్తని ప్రచురించలేదనే వివరణ ఇవ్వాల్సి వచ్చింది. భారీ విపత్తులు, సునామీలు, వరదలు, ప్రమాదాలు, బతుకు చిత్రాలు అనేక అంశాల్లో ఫొటో ప్రాధాన్యత తీసివేయలేనిది.



**పత్రికా ప్రకటనలకు ఫొటోలు వాడొచ్చా?**

సహజంగా ఏదైనా అంశం మీదనో లేదా ముఖ్య ఘటన చోటుచేసుకున్న సందర్భంలోనో లేక వ్యక్తులు లేదా వ్యవస్థల మీద అనేక అపోహాలు, విమర్శలు ఏర్పడిన సందర్భంలోనో ఆయా సంస్థలు లేదా వ్యక్తులు పత్రికా ప్రకటనలు విడుదల చేస్తుంటారు. అదేవిధంగా ఏదైనా ముఖ్య విషయం ప్రజలకు తెలియజేయాల్సిన సందర్భంలో కూడా పత్రికా ప్రకటనలు విడుదల చేస్తుంటారు. మరి ఇలాంటి సందర్భంలో ఆ పత్రికా ప్రకటనలకు ఫొటో అవసరం ఏం ఉంటుంది? అనే ప్రశ్న ఉంటుంది. సహజంగా ఇలాంటి పత్రికా ప్రకటనలు ఆయా సంస్థలు, సంఘాలు, వ్యక్తులు తమ గుర్తింపును తెలిపే లెటర్‌హెడ్‌ల పేరిట విడుదల చేస్తుంటారు. మరి ఇలాంటప్పుడు ఎలాంటి ఫొటో వాడాల్సిన పని ఉండదు. అయితే పాఠకులను ఆకర్శించడానికి పెద్ద స్థాయి లేదా హోదాల్లో ఉండే నేతలు, లేదా అధికారుల ఫైల్ ఫొటోలను వాడటం అరుదుగా జరుగుతుంటుంది. అయితే ఇటీవల పత్రికా ప్రకటనల సంఖ్య వార్త పత్రికల్లో విపరీతంగా కన్పిస్తోంది. ఏదో ఒక సంఘమో లేక ఇంకో వ్యవస్థకో మండల సహాయ కార్యదర్శి పేరిట సగం పేజీ పత్రికా ప్రకటనలు పత్రికల్లో ప్రచురితమవుతున్నాయి. సహజంగా పత్రికా ప్రకటనలు సింగిల్ కాలం వార్తలుగానే ఎక్కువగా ఉంటాయి.అయితే నేడు సగం పేజీకి సరిపడా పత్రికా ప్రకటన ప్రచురితం అవుతున్నాయి. అన్నింటికన్నా ముఖ్యంగా ఇలాంటి పత్రికా ప్రకటనలకు విరివిగా ఫొటోలు వాడుతుండం విస్తుపోయే అంశం.తెలంగాణ రైలు పట్టాలు తప్పిందని దీనికి బాధ్యతగా ప్రధాన మంత్రి రాజీనామా చేయాలంటూ ఏదో మండలానికి ఏదో సంఘానికి సహాయ కార్యదర్శి డిమాండ్ చేస్తూ ఓ పత్రికా ప్రకటన విడుదల చేస్తే సగం పేజీ వార్తగా ప్రచురితం అవడం పరిపాటిగా మారింది. పైగా ఈ వార్తకు సదరు సంఘం సహాయ కార్యదర్శి ఫోన్‌లో మాట్లాడుతూ అందంగా దిగిన ఫొటోని వాడుతున్నారు. అక్కడ జరిగింది విషాదం..అలాంటి వార్తకు పోజు పెట్టిన ఫొటో ప్రచురితం చేయడం ఎబ్బెట్టుగా ఉంటుంది. కాగా ప్రధాన మంత్రిని రాజీనామా చేయాలంటూ ఏదో సంఘం మండల సహాయకార్యదర్శి డిమాండ్ చేస్తే దాన్ని సగం పేజీ వార్తగా ప్రచురించడం ఏ మీడియాకు తగదు. అదేవిధంగా విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఫలానా సంఘం నేత అంటూ ఇటీవల విరివిగా వార్తలు ప్రచురితం అవుతున్నాయి. ఇలాంటి వార్తలకు ఫొటో ప్రచురించే సమయంలో జాగ్రతలు తీసుకోవాలి. విలేకరుల సమావేశం నిజంగా జరిగిందా? జరిగితే విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన వారి వివరాలు ఏంటి? వారి గుర్తింపు ఏంటి? ఎక్కడ విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు? ఎందుకు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు? ఫొటో ఎక్కడ? ఇలా అనేక అంశాలను పరిశీలించిన తర్వాతనే వార్తను ప్రచురించాలి. ఎందుకంటే విలేకరుల సమావేశం నిర్వహించకుండానే ఏదో తను చెప్పదల్చుకున్న విషయాన్ని తనే రాసుకుని ఫైల్ ఫొటోలు జతచేసి విలేకరుల సమావేశంలో మాట్లాడిన నేతలు అంటూ పంపిస్తున్న వార్తలు లెక్కలేనన్ని ఉంటున్నాయి. అందుకే పాత్రికేయులు పత్రికా సమావేశం పేరిట వచ్చే వార్తలు, ఫొటోలపై జాగ్రత్త వహించాలి. జరగని పత్రికా సమావేశంలో వ్యక్తులు లేదా నేతలు మాట్లాడే మాటలు చేసే విమర్శలతో వాటిని పత్రిల్లో ప్రచురితం చేయడం మూలంగా అనేక రకాల ఇబ్బందులను విలేకర్లు ఎదుర్కోవాల్సి ఉంటుంది. అందుకే పత్రికా ప్రకటనలు, పత్రికా సమావేశాల విషయంలో పాత్రికేయులు ఒకటికి రెండుసార్లు సరిచూసుకుని వార్తలను నివేదించాలి.

..............................

మానసాని కృష్ణా రెడ్డి
9618616110
8074124190

..............................

# చేతివ్రాత తరగతులు



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేటమండలకేంద్రంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం దరిపెల్లి శ్రీనివాస్ గురువారం చేతివ్రాత తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమం చాలా అభినందించదగ్గ విషయం. పాఠశాల దశలోనే చక్కటి చేతివ్రాత ను అలవరచుకోవడం వల్ల విద్యార్థులలో ఏకాగ్రత పెరగడమే కాకుండా, పరీక్షల్లో మంచి మార్కులు సాధించడానికి కూడా అది ఎంతో దోహదపడుతుంది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు**

# కార్పెట్ల పంపిణీ




**వాస్తవం : రాజేంద్రనగర్**

కేంద్ర ప్రభుత్వ సంస్థ ఐఐఓఆర్ (ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ సీడ్స్ రీసర్చ్) ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ పి.ఎస్. శ్రీనివాస్ తన ఉదారతను చాటుకున్నారు. గురువారం రాజేంద్రనగర్ ప్రేమావతి పేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కనీస వసతులు కల్పించాలని ఉద్దేశ్యంతో ఉచితంగా కార్పెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బాల్యంలో ప్రభుత్వ పాఠశాలలో,ప్రభుత్వ కళాశాలలో చదివి నేడు ఈ స్థాయికి చేరుకున్నారని తెలిపారు. పే బ్యాక్ టు సొసైటీ అనే నినాదంతో ఈ చిన్న సహాయం చేశానని పేర్కొన్నారు. ప్రభుత్వ సంస్థలో కీలకమైన శాస్త్రవేత్తగా విధులు నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా ఉంటూ విద్యార్థులకు సహాయం అందించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మునిరా బేగం ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.సరిత,జై భీమ్ జైరాం సంఘం అధ్యక్షుడు గోల్కొండ రాజ్ కుమార్,ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం,తదితరులు పాల్గొన్నారు.

**కష్టకాలంలో అండగా నిలిచిన**

# వ్యాల్ల హరీష్ రెడ్డి



**వాస్తవం : గోదావరిఖని**

గోదావరిఖని మార్కండేయ కాలనీ శ్రీ బాలాజీ నగర్‌కు చెందిన రెడ్డిమల్ల సాత్విక్ కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, రామగుండం నియోజకవర్గం వ్యాల్ల హరీష్ రెడ్డి పరామర్శించారు కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న తండ్రి రెడ్డిమల్ల ఈశ్వర్ అనంతరం ఐదు నెలల వ్యవధిలోనే తమ్ముడు రిత్విక్ కూడా మృతి చెందడంతో తీవ్ర విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చారు వారి ఆర్థిక పరిస్థితిని అడిగి తెలుసుకుని తక్షణ సహాయంగా రూ.10,000 ఆర్థిక సాయం అందజేశారు ఈ సందర్భంగా వ్యాల్ల హరీష్ రెడ్డి మాట్లాడుతూ కష్టకాలంలో ఆ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని రానున్న రోజుల్లో కూడా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఒంటరి మహిళ దారుణ హత్య

### ఒంటిపై ఉన్న బంగారం
### వెండి దోచుకెళ్లిన గుర్తు తెలియని దుండగులు

**వాస్తవం : హుస్నాబాద్**

ఒంటరిగా ఉన్న వృద్ధురాలిని హత్య చేసి ఆమె ఒంటిపై ఉన్న బంగారం,వెండి అపహరించుకుపోయిన ఘటన హుస్నాబాద్ నియోజకవర్గంలో జరిగింది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం...సిద్దిపేట జిల్లా కోహెడ మండలం పోరెడ్డిపల్లె గ్రామంలో వృద్ధురాలు బుచ్చవ్వ (80) దారుణ హత్యకు గురయింది. ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తున్న వృద్ధురాలి పై గుర్తు తెలియని దుండగులు బుధవారం అర్ధరాత్రి దాడి చేసి గొంతు నులిమి చంపినట్లు ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. వృద్ధురాలి మెడలో ఉన్న 2 తులాల బంగారం గొలుసు, కాళ్లకు ఉన్న 50 తులాల వెండి కడాలు ఎత్తుకెళ్లినట్లు కుటుంబ సభ్యులు గుర్తించారు. వృద్ధురాలికి ముగ్గురు కుమారులు ఉంటుండగా వారు మరోచోట ఉంటున్నారు. ఇంట్లో వృద్ధురాలు ఒంటరిగా ఉంటుండగా కుమారులు వృద్ధురాలి బాగోగులు చూసుకుంటున్నారు. ఉదయం వచ్చి చూసేసరికి వృద్ధురాలు విగతజీవిగా పడి ఉండటాన్ని గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీం,డాగ్ స్క్వాడ్‌తో దర్యాప్తు





చేస్తున్నారు. ఘటన స్థలాన్ని హుస్నాబాద్ ఏసిపి సదానందం, ఎస్సై అభిలాష్ పరిశీలించారు.

### హైదరాబాద్‌లోని రోడ్డుప్రమాదంలో
# జోగాపూర్ యువకుడు మృతి

**వాస్తవం : చందుర్తి**



చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన గాజుల మల్లేశం కుమారుడు గాజుల సంతోష్ హైదరాబాద్‌లో జరి గిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. జిహెచ్ఎంసి లారీ ఏ పీ 20 టి బి 6678 వెనుక నుండి ఢీకొనడంతో అక్కడిక క్కడే మృతి చెందినట్లు మృ తుని కుటుంబ సభ్యులు తెలిపా రు.మృతుడు హైదరా బాదులో ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యో గం చేస్తు జీవనం సాగిస్తుండేవాడు. కాగా మృతుడి తండ్రి మల్లేశం టైలరింగ్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.రెక్కాడి తే కానీ డొక్కాడని పరిస్థితి.తన ఇద్దరు కుమారులలో పెద్ద కుమారుడు సంతోష్ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉండేవాడు. చిన్న కుమారుడు విద్యాభ్యాసం చేస్తున్నాడు.సంతోష్ మృతి చెందడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. సం తోష్ మృతితో జోగాపూర్‌లో విషాదఛాయలు అలుముకు న్నాయి.

### ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా
# ముందుకు సాగుతాం

మన్నె గోవర్ధన్ రెడ్డి

**వాస్తవం : జూబ్లీహిల్స్**



ఖైరతాబాద్ డివిజన్ ఆంధ్ర గల్లీలో "సమస్యలపై సమరం" కార్యక్రమంలో భాగంగా గురువారం ఖైరతాబాద్ నియోజకవర్గ బి .ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జ్ మన్నె గోవర్ధన్ రెడ్డి పర్యటించారు.స్థానికులు ఎదుర్కొం టున్న జిహెచ్ఎంసి స్టార్మ్ వాటర్ లైన్, రోడ్డు దుస్థితి,డ్రైనేజీ సమస్యలు, మంచి నీటి ఇబ్బందులు,అలాగే ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తం భాల గురిం చి స్థానికులు మన్నె గోవర్ధన్ రెడ్డికి వివరించారు. ము ఖ్యంగా ప్రజలకు ప్రమాదకరంగా మారిన మూడు విద్యుత్ స్తంభాలను తక్షణమే తొలగిం చి షిఫ్టింగ్ చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భం గా సంబంధిత జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ అధికారులతో సమన్వయం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్థానికులకు హామీ ఇచ్చా రు. అదేవిధంగా ఎలక్ట్రికల్ ఎస్ ఈ .తో మాట్లాడి ప్రమాదకరంగా ఉన్న మూడు విద్యు త్ స్తంభాలను త్వరితగతిన షిఫ్టింగ్ చేయిస్తానని భరోసా కల్పించారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రతి గల్లీ, ప్రతి బస్తీలో ప్రజల కు అండగా నిలుస్తూ ముందుకు సాగుతామని తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఖైరతాబాద్ డివిజన్ మాజీ అధ్యక్షులు ఆనంద్ , శ్రీనివాస్, శ్యామ్ గౌడ్, కన్న యాదవ్, బాసిత్, అంజన్ కుమార్, వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.

# మజీద్ టర్నింగ్ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**వాస్తవం : రామగుండం రూరల్**

అధికారులతో సమీక్ష నిర్వహించి పనులు వేగవంతం చేయాలని ఆదేశం పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం రామగుండం మజీద్ టర్నింగ్ వద్ద జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతి,నాణ్యత,ప్రజలకు కల్పిస్తున్న ప్రత్యామ్నాయ రవాణా ఏర్పాట్లపై అధికారులను అడిగితెలుసుకున్నారు.అనంతరం సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే, రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, మజీద్ టర్నింగ్ ప్రాంతం రామగుండంలోని అత్యంత రద్దీ కూడళ్లలో ఒకటని, ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రోడ్డు పనులు పూర్తయితే ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు ప్రజలు





సురక్షితంగా ప్రయాణించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ప్రజలకు ఇబ్బందులు తగ్గేలా పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో నగర మేయర్ మహంకాళి స్వామి, ఇంచార్జ్ కమిషనర్ అరుణ శ్రీ, అధికారులు, కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధనకే జిల్లా మహాసభ

### భారీ ఎత్తున నిర్వహణకు కమిటీల ఏర్పాటు

**వాస్తవం : అందోల్**

జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో టియుడబ్ల్యుజే(ఐజేయు) జిల్లా మహాసభను ఈనెల 9వ తేదీన భారీ ఎత్తున నిర్వహిస్తున్నామని రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కే ఫైసల్, జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి , జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్ తెలిపారు. మహాసభ ఏర్పాట్లకు సంబంధించి గురువారం సంగారెడ్డి లోని టీఎన్జీవో భవన్‌లో సమీక్ష జరిగింది.ఈ సందర్భంగా ఫైసల్ మాట్లాడుతూ జిల్లాలోని జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం లక్ష్యంగా ఈ సభను నిర్వహిస్తున్నామని అన్నారు. చాలామంది అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇంకా రాలేదని, హెల్త్ కార్డు సమస్య ఇంకా పెండింగ్ లోనే ఉందని చెప్పారు. అదే సమయంలో ఉద్యోగ భద్రత కూడా లేకుండా పోయిందని అన్నారు. వీటన్నిటిపై చర్చించడానికి గాను 9వ తేదీన సంగారెడ్డిలో మహాసభ జరుపుతున్నామని వివరించారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరు పాత్రికేయులకు పదివేల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తున్నామని ప్రకటించారు.జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ జిల్లాలోని పాత్రికేయుల సమస్యల పరిష్కారమే తమ యూనియన్ లక్ష్యం అని వెల్లడించారు.అంతేకాకుండా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, చిన్న మధ్య తరహా పత్రికలు, ఉర్దూ పత్రికలు,కేబుల్ టీవీ, ఫోటోగ్రాఫర్లు ,వీడియో గ్రాఫర్లు దశాబ్దాలుగా ఈ వృత్తినే నమ్ముకుని జీవిస్తున్నారని అన్నారు. వారందరికీ ఈ మహాసభ ద్వారా భరోసా కల్పించనున్నట్లు చెప్పారు. అర్హులైన వారందరికీ ఇంటి స్థలం,హెల్త్ కార్డు,అక్రిడేషన్ కార్డులను సాధించడం జరుగుతుందన్నారు.మహాసభ నిర్వహణకు ఆహ్వాన కమిటీ, రిజిస్ట్రేషన్ కమిటీ, ఫుడ్ కమిటీ, వేదిక అలంకరణ కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రామనారాయణతో పాటుజిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇతర ముఖ్యులు మహాసభకు హాజరవుతున్నందున అన్ని మండలాల నుంచి నియోజకవర్గ కేంద్రాల నుంచి పెద్ద ఎత్తున పాత్రికేయులు తరలి కావాలని కోరారు. ఈ మేరకు ఆయా ప్రాంతాలలో సమన్వయం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్ మాట్లాడుతూ నాడు ఉమ్మడి రాష్ట్రంలో నేడు తెలంగాణలో జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం గళమెత్తుతున్న సంఘం తనదేనని అన్నారు. అన్ని విభాగాల జర్నలిస్టుల ఐక్యతకు పాటుపడుతూ, వారి సంక్షేమానికి కృషి చేస్తున్నామని వివరించారు.ఈ సందర్భంగా మహాసభ పోస్టర్ ను విడుదల





చేశారు. జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు అనిల్ ప్రధాన కార్యదర్శి ఆసిఫ్, జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దిక్, జిల్లా కోశాధికారి మసూద్, ఇతర ముఖ్యులు సిద్దన్న పాటిల్, శ్రీనాథ్ ,బసవరాజ్ , హాజీ, వెంకటరెడ్డి, మల్లేశం,బాసిత్ ,అన్వర్, మతీన్, విల్సన్, ఈశ్వర్ చవాన్, లక్ష్మణ్,సంగమేశ్వర్ , ప్రభాకర్, నజీర్,అంజయ్య, రమేష్ గౌడ్ ,వెంకటేష్, రవీందర్, సత్తార్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో హక్కులుండవా కేవలం లెక్కలేనా

### ఆదాయ లెక్కలకే అధికారులా - వారికచ్చే బకాయిలు అడగకూడదా?
### రోజు-రోజుకి ముదురుతున్న అధికారుల హక్కుల నిరసన సెగ
### సింగిరేణి సంస్థకు, రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనా లేదు


**వాస్తవం : మందమర్రి**

మంచిర్యాల జిల్లామందమర్రి ఏరియా సింగరేణి అధికారుల రిలే నిరాహార దీక్షలు నాలుగో రోజుకు చేరింది. గురువారం దీక్షలో ఎక్కువ సంఖ్యలో అధికారులు పాల్గొన్నారు, వీరితో పాటు మహిళాధికారులు కూడా దీక్షలో పాల్గొన్నారు.జీతంలో భాగమైన పిఆర్పి చెల్లింపు విషయంలో జాప్యం దృష్ట్యా,పే అ ప్గ్రేడేషన్,ఫ్రీ ఎలక్ట్రిసిటీ బిల్, ఫీ రియాంబర్స్మెంట్, కంపెనీకి రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని,గత కొద్ది రోజులు గా సింగరేణిలోని 2400 మంది అధికారులు శాంతియుతం గా ఆందోళన కార్యక్రమాలు చేస్తున్న విషయం తెలిసిందే.కం పెనీ అభివృద్ధికి సమయాభావం లేకుండా కృషి చేసే..అధి కారులకు ఇలాంటి పరిస్థితి రావడం శోచనీయం అని భావి స్తున్నారు, ఇప్పటికైనా.. ప్రభుత్వం, యాజమాన్యం స్పందించి వారి న్యాయమైన డిమాండ్లు తీర్చాలని మందమర్రి ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు ఎస్.రమేష్ తెలియజేశారు.గు రువారం దీక్ష శిబిరంలో అధికారుల సంఘం వైస్.ప్రెసి డెం ట్ నాగ వర్ధన్,జాయింట్ సెక్రెటరీ ఆర్.నరేష్ సిహెచ్. రమే ష్,సిన్హా ,కార్తీక్,కే.సత్య గౌడ్,ఎం.రామకృష్ణ,కే.కిరణ్ కుమార్, కె.భార్గవ్,మహిళా అధికారులు డాక్టర్.శ్రీజ ,డాక్టర్ గౌతమి స్వచ్ఛందంగా పాల్గొన్నారు.అధికారులు చేస్తున్న ఈ దీక్ష కా ర్యక్రమానికి సీనియర్ అధికారుల సతీమణులు సఫియా ఖాద ర్,సునీత సంతోష్,మాధవి మురళి విచ్చేసి వారి మద్దతు తెలి పారు.వీరితోపాటు మందమర్రి ఏరియా సీనియర్ ,జూనియర్ అధికారులు పాల్గొన్నారు.




# చేర్యాల సిఐ,కానిస్టేబుల్పై
# మానవ హక్కుల కమిషన్లో ఫిర్యాదు




**వాస్తవం : మద్దూరు**

గుర్జకుంట గ్రామానికి చెందిన కాశెట్టి వెంకటయ్య కుటుంబ సభ్యులు..చేర్యాల సిఐ బానోత్ రమేష్ నాయక్, కానిస్టేబుల్ పిట్ల కిరణ్లపై తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ లో బుధవారం ఫిర్యాదు చేశారు.వెంకటయ్యకు ఉన్న వారస త్వ భూ తగాదాలో పోలీసులు జోక్యం చేసుకుని, ప్రత్యర్థుల తో కుమ్మక్కయ్యారని బాధితులు ఆరోపించారు.సిఐ, కానిస్టే బుల్ తమ్ము ఫోన్లో మరియు స్టేషన్లో పరుష పదజాలం తో దూషించారని, మహిళ, సీనియర్ సిటిజన్ అని కూడా చూడకుండా బెదిరింపులకు గురిచేశారని, తప్పుడు ఎఫ్ఐ ఆర్ నమోదు చేశారని బాధితులు పేర్కొన్నారు.పోలీసుల వేధింపులు భరించలేక బాధితుడి కుమారుడు రాకేష్.. మా నవ హక్కుల న్యాయవాది పత్తి నరేష్ ద్వారా మానవ హక్కు ల కమిషన్ను ఆశ్రయించి,రాతపూర్వకంగా ఫిర్యాదు చేశా రు.తమకు ప్రాణభయం ఉందని, సదరు పోలీసులపై చర్య లు తీసుకోవాలని కోరారు.ఈ ఆరోపణలను చేర్యాల సిఐ రమేష్ నాయక్ పూర్తిగా ఖండించారు. తాము చట్టప్రకారమే వ్యవహరించామని, ఎవరినీ బెదిరించలేదని స్పష్టం చేశారు.

# కాటారంలో కలెక్టర్ విస్తృత పర్యటన

### అంగన్వాడీ,పాఠశాల,పీఏసీఎస్, ఆర్డీఓ కార్యాలయాల ఆకస్మిక తనిఖీ

**వాస్తవం : కాటారం**

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం కాటారం మండలం లో విస్తృతంగా పర్యటించి అంకుషాపూర్ అంగన్వాడీ కేం ద్రం,ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల,గారేపల్లి ప్రాథమిక వ్యవసా య సహకార సంఘం (పీఏసీఎస్), కాటారం ఆర్డీఓ కార్యాల యాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ సేవల అమలు, సంక్షేమ పథకాల నిర్వహణ, రైతులకు అందుతున్న సేవలు, రెవెన్యూ వ్యవహారాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.ముందుగా అంకు షాపూర్ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ చిన్నా రులతో ముచ్చటించి వారి ఆరోగ్యం,పోషణ,విద్యా పరిస్థితు లపై ఆరా తీశారు. బాలింతలు, చిన్నారులకు బాలామృతం, కోడిగుడ్లు పంపిణీ చేసి గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం నాణ్యంగా అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం నాణ్యతను పరి శీలించారు. విద్యార్థులకు ప్రతిరోజూ పరిశుభ్రమైన, నాణ్యమై న భోజనం అందించాలని, పాఠశాల పరిసరాలను పరిశు భ్రంగా ఉంచడంతో పాటు విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెంపొందించాలని సూచించారు.తదుపరి గారేప ల్లి పీఏసీఎస్లో యూరియా బుకింగ్, ఎరువుల నిల్వలు, స్టాక్ నిర్వహణను పరిశీలించారు.రైతులతో నేరుగా మాట్లాడి ఎరు వుల పంపిణీలో ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసు కున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరి యా పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని,నానో యూరి యా వినియోగంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించా లని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.అనంతరం కాటారం ఆర్డీఓ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో స మావేశమై సబ్డివిజన్ పరిధిలోని భూ సమస్యలు, సాదా బై నామా, భూ భారతి దరఖాస్తులు, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు భూసేకరణ అంశాలపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు పారద ర్శకమైన సేవలు అందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ పర్యటనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజ యలక్ష్మి, ఆర్డీఓ రవీందర్, జిల్లా వ్యవసాయ అధికారి బాబు రావు, మహిళా శిశు సంక్షేమ అధికారి మల్లేశ్వరి, సీడీపీఓ రాధిక, తహసీల్దార్ నాగరాజ్, ఎంపీడీవో బాబు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





# జులై 7న ఆవిర్భావ దినోత్సవం
# ఘనంగా నిర్వహించాలని పిలుపు



**వాస్తవం : మద్దూరు**

ముస్త్యాల గ్రామంలో మాదిగ యువకుల సమావేశం సిది పేట జిల్లా చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలో గో టు విలేజ్ కార్యక్రమంలో భాగంగా మాదిగ యువకుల సమా వేశం జరిగింది.చేర్యాల మండల సీనియర్ నాయకులు సొం టె విక్రమ్ మాదిగ ఈ కార్యక్రమాన్ని సమన్వయంచేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంఆర్పీఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ముక్కపల్లి రాజు మాదిగ, నాయకులు మల్లి గారి యాదగిరి మాదిగ హాజరై మాట్లాడారు.ఎస్సీ వర్గీకర ణ ఫలాలను అందుకొని, మాదిగలు విద్యా, ఉద్యోగ రంగా ల్లో రాణించాలని పిలుపునిచ్చారు.?జూలై 7న జరగబోయే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహిం చుకోవాలని కోరారు.?ఈ కార్యక్రమంలో గ్రామ ఎంఆర్పీ ఎస్ నాయకులు చేరన్, అజ్జు మాదిగ మరియు స్థానిక యువకులు పాల్గొన్నారు.

# శ్రీ పోచమ్మ తల్లి బోనాల మహోత్సవంలో ఆది శ్రీనివాస్

**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండలం అనంతపల్లి గ్రామంలో గురువారం శ్రీ పోచమ్మ తల్లి బోనాల మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేము లవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ప్రజలతో కలిసి మహోత్సవ కార్యక్రమాల్లో పాల్గొని ఆది శ్రీనివాస్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి ఆశీ స్సులతో రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ చిలుక బాబు, ఆత్మ వేములవాడ డివిజన్ కన్వీనర్ ముస్కు ముకుంద రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు నాగం కు మార్, గ్రామ ప్రముఖులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# రెండు రాష్ట్రాల్లో అస్తిత్వ సెగలు



డా. సూర్యదేవర రామకృష్ణ
9490754169

**గత** కొన్ని రోజులుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో ఒక రకమైన నిశ్శబ్ద రాజకీయ యుద్ధం నడుస్తోంది. రాజకీయాలు, భావోద్వేగాలు మేళవించిన ఒక తీవ్రమైన వాతావరణం మళ్ళీ రెండు తెలుగు రాష్ట్రాలను చుట్టేసింది. ఎప్పుడో ముగిసిపోయిందనుకున్న పాత అస్తిత్వ వివాదం, సరిహద్దుల అంశం ఇప్పుడు సరికొత్త రూపంలో సామాజిక మాధ్యమాల వేదికగా, జర్నలిస్టుల అరెస్టుల సాకుగా మళ్ళీ తెరపైకి రావడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. యూట్యూబర్లపై అర్ధరాత్రి వేళ జరిగిన పోలీస్ చర్యలు, సీనియర్ జర్నలిస్టుల అరెస్టులు, మేధావులపై నాన్‌బెయిలబుల్ కేసుల నమోదు, వీటన్నింటికీ నిరసనగా రోడ్లపైకి వస్తున్న జర్నలిస్టు సంఘాలు ఈ తాజా పరిణామాల పరంపర కేవలం చట్ట నిబంధనల చట్రంలో ముగిసిపోయేలా లేదు. వివిధ ప్రధాన పత్రికలు, డిజిటల్ మీడియా వేదికల నుండి సేకరించిన సమాచారం ఆధారంగా మన ముందున్న ఈ సమగ్ర విశ్లేషణ, రేపటి రాజకీయ చిత్రపటాన్ని ఎలా మార్చబోతోందో చూద్దాం.

**అర్ధరాత్రి అరెస్టుల వెనుక అసలు కథేంటి?**

ఈ మొత్తం వివాదానికి కారణమైన ఘట్టం ప్రశ్న యూట్యూబ్ ఛానల్ వేదికగా మొదలైంది. ఆ ఛానల్ నిర్వాహకుడు బచ్చలకూరి జోసెఫ్ అలియాస్ రావణ్‌ను హైదరాబాద్ నడిబొడ్డున అర్ధరాత్రి వేళ ఆంధ్రప్రదేశ్ పిఠాపురం పోలీసులు అదుపులోకి తీసుకోవడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఆయనను ఆంధ్రాకు తరలించి విచారిస్తున్నారు. ఏలూరులో జరిగిన ఒక బహిరంగ సభలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నాదెండ్ల మనోహర్‌లపై రావణ్ చేసిన కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలే ఈ చట్టపరమైన చర్యకు కారణమని పోలీసులు చెబుతున్నారు. అయితే కథ అక్కడితో ఆగలేదు. ఓ ఛానల్‌కు చెందిన మరో జర్నలిస్టు కేవీ రెడ్డిని కూడా ఆంధ్రా పోలీసులు అరెస్టు చేశారు. ఆ సమయంలో ఆయన కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేసిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ అరెస్టుల పర్వంలో తెలంగాణ పోలీసులు ఏపీ పోలీసులకు సహకరించడంపై బీఆర్ఎస్ అగ్రనేత కల్వకుంట్ల కవిత తీవ్రంగా మండిపడ్డారు.

**ప్రొఫెసర్ నాగేశ్వర్ వివాదం: అపోహలు - నిజాలు:**

ఇదే తరుణంలో ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, మేధావి ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ రావుపై జనసేన పార్టీ ప్రతినిధుల ఫిర్యాదు మేరకు ఆంధ్రప్రదేశ్‌లో కేసులు నమోదు కావడం సంచలనం సృష్టించింది. ఆయన్ను కూడా హైదరాబాద్‌లోనే అరెస్టు చేసేందుకు ఏపీ ప్రత్యేక బలగాలు వస్తున్నాయంటూ సోషల్ మీడియాలో ఒక్కసారిగా వార్తలు వ్యాపించాయి. దీంతో ముందస్తు జాగ్రత్తగా ఆయన నివాసం వద్ద తెలంగాణ పోలీసులు మోహరించారు. కాని, ఈ అరెస్టు ప్రయత్నం వార్త పూర్తిగా వాస్తవ దూరం అని, ఇది కేవలం సామాజిక మాధ్యమాల్లో కొంతమంది సృష్టించిన అపోహ మాత్రమేనని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఫ్యాక్ట్–చెక్ విభాగం అధికారికంగా స్పష్టం చేయడంతో వివాదం సద్దుమణిగింది. దీనిపై ప్రొఫెసర్ నాగేశ్వర్ రావు స్పందిస్తూ, నాపై పెట్టే అక్రమ కేసులు, అరెస్టుల బెదిరింపులకు నేను ఎన్నటికీ భయపడబోను. ఏ ప్రాంత రాజకీయాలనైనా నిష్పాక్షికంగా విశ్లేషించే ప్రజాస్వామ్య హక్కు నాకుంది అని స్పష్టం చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ పిలుపు మేరకు హైదరాబాద్ గన్‌పార్క్‌లోని అమరవీరుల స్తూపం వద్ద జర్నలిస్టులు భారీ ఎత్తున తరలివచ్చారు. నిరసన వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం తమకిచ్చిన ఇళ్ల స్థలాలు, ఆరోగ్య సదుపాయాల హామీలను నెరవేర్చడం లేదనే అసంతృప్తితో పాటు, ఆంధ్రా పోలీసులు తెలంగాణకు వచ్చి జర్నలిస్టులను అరెస్ట్ చేయడంపై తమ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

**రేవంత్ రెడ్డిపై విమర్శల శరపరంపర:**

ఈ మొత్తం రాజకీయ గందరగోళంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షాల విమర్శలకు కేంద్రబిందువుగా మారారు. పొరుగు రాష్ట్ర పోలీసులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పరోక్షంగా సహకరించడం వెనుక రేవంత్ రెడ్డి రాజకీయ నిర్లిప్తతే ప్రధాన కారణమని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతూ, రేవంత్ రెడ్డి తీరును తప్పుబట్టారు. మరోవైపు కవిత మరింత దూకుడు పెంచి, రేవంత్ రెడ్డి పొరుగు రాష్ట్ర రాజకీయ నేతల ప్రయోజనాలను కాపాడుతున్నారంటూ విమర్శించారు. తెలంగాణ ముఖ్యమంత్రి వైఖరి వల్లే, ఆంధ్రా పోలీసులు ఇక్కడికి వచ్చి సులువుగా చట్టపరమైన చర్యలు తీసుకోగలుగుతున్నారనే భావన తెలంగాణ సమాజంలో నెమ్మదిగా బలపడుతోందని పలు విశ్లేషణాత్మక కథనాలు పేర్కొంటున్నాయి. అయితే, ఇది కేవలం ప్రతిపక్షాల కోణం మాత్రమేనని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ వివాదంపై ఇంకా తన అధికారిక మౌనాన్ని వీడలేదన్నది వాస్తవం. ఇదే తరుణంలో సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి లాంటి ఉద్యమకారులు పాత అంశాలను ప్రస్తావించారు. తెలంగాణ మీడియా రంగంలో ఇప్పటికీ ఇతర ప్రాంతాల పెట్టుబడిదారుల, యాజమాన్యాల ఆధిపత్యమే నడుస్తోందని, స్థానిక జర్నలిస్టులకు అక్రిడిటేషన్ల జారీలో తీవ్ర వివక్ష జరుగుతోందని ఆరోపించారు. అందువల్ల ఇది కేవలం ఒక సాధారణ అరెస్టు వివాదం కాదు, దీని వెనుక తెలంగాణ స్వయం నిర్ణయాధికారం, అస్తిత్వ భావనల చుట్టూ అల్లుకున్న లోతైన అసంతృప్తి దాగి ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

> **తెలంగాణ ముఖ్యమంత్రి వైఖరి వల్లే, ఆంధ్రా పోలీసులు ఇక్కడికి వచ్చి సులువుగా చట్టపరమైన చర్యలు తీసుకోగలుగుతున్నారనే భావ న తెలంగాణ సమాజంలో నెమ్మదిగా బలపడుతోం దని పలు విశ్లేషణాత్మక కథనాలు పేర్కొంటున్నా యి. అయితే, ఇది కేవలం ప్రతిపక్షాల కోణం మాత్రమేనని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ వివా దంపై ఇంకా తన అధికారిక మౌనాన్ని వీడలే దన్నది వాస్తవం.**



**భవిష్యత్ పరిణామాలు ఎలా ఉండబోతున్నాయి?**

గత చరిత్రలోని కీలక ఘట్టాలు (1969 నాటి తొలిదశ ఉద్యమం, 2009–14 నాటి మలిదశ ప్రత్యేక తెలంగాణ ఉద్యమం) సాగిన తీరును, ప్రస్తుత రాజకీయ సమీకరణాలను బేరీజు వేస్తూ రాబోయే రోజుల్లో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకోవచ్చో పరిశీలిస్తే స్వల్పకాలిక ప్రభావం, రాబోయే రోజుల్లో జర్నలిస్టు సంఘాలు, బీఆర్ఎస్ మరియు ఇతర ప్రాంతీయ అనుబంధ సంస్థలు మరిన్ని ధర్నాలు, నిరసనలతో రోడ్లపైకి వచ్చే అవకాశం ఉంది. అరెస్ట్ అయిన కేవీ రెడ్డి, రావణ్‌ల తక్షణ విడుదల కోసం హైకోర్టులో రిట్ పిటిషన్ల ద్వారా న్యాయపోరాటం మరింత ముమ్మరం కావచ్చు. మధ్యకాలిక ప్రభావం, అంతర్ రాష్ట్ర పోలీసు నిబంధనలు మరియు రాష్ట్రాల సరిహద్దుల పరిధిపై పెద్ద ఎత్తున మేధావుల చర్చ జరిగే అవకాశం ఉంది. తెలంగాణ ప్రభుత్వం తన సొంత పోలీసు యంత్రాంగం యొక్క పాత్రపై అసెంబ్లీలో లేదా మీడియా ముందు వివరణ ఇవ్వక తప్పని పరిస్థితిని ప్రతిపక్షాలు కల్పించేలా కనిపిస్తున్నాయి. దీర్ఘకాలిక ప్రభావం, ఒకవేళ ఇలాంటి అరెస్టులు భవిష్యత్తులోనూ పునరావృతమైతే, కాలగర్భంలో కలిసిపోయిందనుకున్న ప్రాంతీయ, భావోద్వేగ నినాదాలు మళ్ళీ తెలంగాణ సమాజంలో తెరపైకి వచ్చే ప్రమాదం ఉంది. ముఖ్యంగా ఎన్నికల వేళల్లో బీఆర్ఎస్ వంటి ప్రాంతీయ పార్టీలకు ఇది ఒక బలమైన రాజకీయ అస్త్రంగా మారే అవకాశాలను కొట్టిపారేయలేము.

**ముగింపు:**

జర్నలిస్టుల అరెస్టులు, మేధావులపై కేసుల నమోదు, రెండు రాష్ట్రాల పోలీసుల మధ్య ఉన్న సమన్వయం చుట్టూ తిరుగుతున్న ఈ వివాదం కేవలం చట్టపరమైన సెక్షన్లకు సంబంధించిన అంశం మాత్రమే కాదు. ఇది పౌరుల భావప్రకటనా స్వేచ్ఛను, రెండు రాష్ట్రాల భౌగోళిక అధికార పరిధిని, అలాగే దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న తెలంగాణ అస్తిత్వ భావోద్వేగాన్ని తాకుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చట్టాన్ని గౌరవించి, నిబంధనల మేరకే చర్యలు తీసుకున్నామని సమర్థించుకుంటుంటే, తెలంగాణలోని ప్రాంతీయ శక్తులు మాత్రం దీనిని స్పష్టమైన అధికార దుర్వినియోగంగా, మీడియా గొంతు నొక్కే ప్రయత్నంగా అభివర్ణిస్తున్నాయి. ఏదేమైనా, రాబోయే రోజుల్లో ఈ వివాదం ఏ మలుపు తిరుగుతుందో చూడాలంటే, ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు మరియు రాజకీయ అధినేతలు తీసుకోబోయే తదుపరి వ్యూహాత్మక అడుగులే అత్యంత కీలకం కానున్నాయి.

## ఎంఎస్ఎంఈ ఐడియా హ్యాకథాన్

# పోటీల్లో పాల్గొనండి

**గీతం విద్యార్థులకు పిలుపు**
**జాతీయ స్థాయి పోటీల్లో**
**మరోసారి సత్తాచాటాలని సూచన**

**పటాన్చెరు , జూలై02 (వాస్తవం):** భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) మంత్రిత్వ శాఖ ప్రతిష్టాత్మక ఆవిష్కరణల కార్యక్రమమైన ఎంఎస్ఎంఈ ఐడియా హ్యాకథాన్ 6.0లో చురుకుగా పాల్గొనాలని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం తన విద్యార్థులు, అధ్యాపకులను కోరింది. అధ్యాపకులను ఉద్దేశించి గీతం వెంచర్ డెవలప్మెంట్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్, ఎంఎస్ఎంఈ ఇంక్యుబేషన్ స్కీమ్ సమన్వయకర్త వికాస్ కుమార్ శ్రీవాస్తవ సూచనలు చేస్తూ, జాతీయ స్థాయి హ్యాకథాన్‌కు సమర్పించేందుకు వీలుగా, విద్యార్థుల ఆశాజనకమైన ఆవిష్కరణలు, పరిశోధన ఆలోచనలు, తరగతి గది ప్రాజెక్టులు, ప్రయోగశాల నమూనాలను గుర్తించి, వాటికి మార్గదర్శకత్వం వహించాలని విజ్ఞప్తి చేశారు. ఎంఎస్ఎంఈ ఐడియా హ్యాకథాన్ 6.0 ఎంపికైన ప్రతి ఆలోచనను ఒక ఫంక్షనల్ ప్రోటోటైప్ గా, ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్‌గా లేదా వాణిజ్యపరంగా లాభదాయకమైన ఉత్పత్తిగా అభివృద్ధి చేయడానికి 15 లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ఎంఎస్ ఎంఈలు, సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించే ఆచరణాత్మక, విస్తరించదగిన, సాంకేతిక ఆధారిత పరిష్కారాలను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని వివరించారు. గీతం గతంలో సాధించిన విజయాన్ని ప్రస్తావిస్తూ, ఎంఎస్ ఎంఈ ఐడియా హ్యాకథాన్ 5.0 కింద నిధుల కోసం విశ్వవిద్యాలయం నుంచి రెండు ప్రతిపాదనలు ఎంపికయ్యాయని శ్రీవాస్తవ తెలిపారు. కాలిన గాయాలకు పోర్టబుల్ డ్యూయల్–మోడ్ చికిత్సాపరికరమైన ఫ్లెక్సీహీల్‌ను అభివృద్ధి చేసినందుకు డాక్టర్ సత్యవ్రత దాష్‌కు 10.2 లక్షల రూపాయల ప్రభుత్వ మద్దతు లభించగా, తీర ప్రాంత విపత్తుల పర్యవేక్షణ, సుస్థిర మత్స్య పరిశ్రమ కోసం ఏఐ ఆధారిత స్మార్ట్ బాయ్ నెట్ వర్క్ అయిన కోస్ట్–సేఫ్ కోసం చంద్రకాంత మహంతి 11.9 లక్షల రూపాయలు సాధించారన్నారు. ప్రస్తుత ఎడిషన్లో గీతం మరింత గొప్ప విజయాన్ని సాధించగలదని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. వినూత్న ఆలోచనలు ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఇంక్యుబేషన్, మెంటరింగ్ మద్దతుతో తమ భావనలను నిధులు పొందే ప్రాజెక్టులుగా మార్చుకోవాలని ఆయన ప్రోత్సహించారు. ఎంఎస్ఎంఈ ఐడియా హ్యాకథాన్ 6.0 కోసం జూలై 5 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారని, ఎంఎస్ఎంఈ ఇన్నోవేషన్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకుని, తమ ప్రతిపాదనలను సమర్పించేటప్పుడు గీతంను హోస్ట్ ఇన్ స్టిట్యూట్‌గా ఎంచుకోవాలని సూచించారు. ఈ హ్యాకథాన్ పునరుత్పాదక శక్తి, శక్తి సామర్థ్యం, ఆటోమోటివ్ టెక్నాలజీ, ఇండస్ట్రీ 4.0, 5.0, రోబోటిక్స్, ఆటోమేషన్, ఇంకా ఇతర అత్యాధునిక సాంకేతికతల వంటి రంగాలలో ఆలోచనలను ఆహ్వానిస్తుందన్నారు. ప్రతిపాదిత ఆవిష్కరణలు నూతనంగా, విస్తరించదగినవిగా, సామాజికంగా సంబంధితమైనవిగా ఉండాలని, వాణిజ్య సామర్థ్యంతో పనిచేసే నమూనాలుగా అభివృద్ధి చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉండాలని స్పష్టీకరించారు. హ్యాకథాన్ గత సంచికలో సాధించిన అద్భుతమైన పనితీరును కొనసాగిస్తూనే, భారతదేశ ఆవిష్కరణ, వ్యవస్థాపక పర్యావరణ వ్యవస్థకు గీతం తన సహకారాన్ని బలోపేతం చేసుకునేందుకు వీలుగా, అర్హులైన విద్యార్థులను, పరిశోధన బృందాలు చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించవలసిందిగా అధ్యాపకులను శ్రీవాస్తవ కోరారు.

# కొండా అలక?

- **కేబినెట్ సమావేశానికి మంత్రి కొండా సురేఖ గైర్హాజరు**
- **యాదగిరి గుట్ట బోర్డు ఏర్పాటే కారణమా?**
- **రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ**

**యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ బోర్డు ఏర్పాటు ప్రక్రియకు సంబంధించిన వ్యవహారమే మంత్రి కొండా సురేఖ అసంతృప్తికి కారణమనే ప్రచారం జోరుగా సాగుతోంది.**



**తెలంగాణ రాష్ట్ర కేబినెట్ సమావేశానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గైర్హాజరు కావడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన కీలక మంత్రిమండలి సమావేశానికి ఆమె రాకపోవడంపై సచివాలయ వర్గాలతో పాటు రాజకీయంగానూ పలు ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి.బుధవారమే సురేఖ తన విదేశీ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి తిరిగి వచ్చినప్పటికీ, గురువారం జరిగిన కేబినెట్ భేటీకి రాకపోవడం వెనుక బలమైన కారణాలే ఉండి ఉంటాయని అంతా భావిస్తున్నారు.**

**హైదరాబాద్, జులై 2:** తెలంగాణ రాష్ట్ర కేబినెట్ సమావేశానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గైర్హాజరు కావడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ముఖ్య మంత్రి అధ్యక్షతన జరిగిన కీలక మంత్రిమండలి సమావేశానికి ఆమె రాకపోవడంపై సచివాలయ వర్గాలతో పాటు రాజకీయంగానూ పలు ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. బుధవారమే సురేఖ తన విదేశీ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి తిరిగి వచ్చినప్పటికీ, గురువారం జరిగిన కేబినెట్ భేటీకి రాకపోవడం వెనుక బలమైన కారణాలే ఉండి ఉంటాయని అంతా భావిస్తున్నారు. ప్రధానంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ బోర్డు ఏర్పాటు ప్రక్రియకు సంబంధించిన వ్యవహారమే మంత్రి కొండా సురేఖ అసంతృప్తికి కారణమనే ప్రచారం జోరుగా సాగుతోంది. తన శాఖకు సంబంధించిన అత్యంత కీలకమైన ఈ బోర్డు ఏర్పాటు విషయంలో దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న తన అభిప్రాయాలను పూర్తిగా పరిగణనలోకి తీసుకోలేదనే భావనతో ఆమె ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయంలో తీవ్ర అలక పూనిన కారణంగానే కొండా సురేఖ ఉద్దేశపూర్వకంగానే ఇవాళ్టి కేబినెట్ సమావేశానికి దూరంగా ఉన్నారని సచివాలయ వర్గాల్లో గట్టిగా చర్చ నడుస్తోంది.

# సన్ ప్రీత్ సింగ్‌కు ఘన వీడ్కోలు

**వాస్తవం : వరంగల్ ప్రతినిధి: జూలై 02**

వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో 15 నెలల పాటు సేవలందించి ఇటీవల సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్‌గా బదిలీ అయిన సన్ ప్రీత్ సింగ్, ఐపీఎస్‌కు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘన వీడ్కోలు లభించింది. గురువారం ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధికారులు సన్ ప్రీత్ సింగ్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై సన్ ప్రీత్ సింగ్‌ను నిలబెట్టి, పోలీస్ అధికారులు తాళ్లతో ఆ వాహనాన్ని లాగుతూ తమ అభిమానాన్ని చాటారు. ఈ భావోద్వేగ ఘట్టం అందరినీ కదిలించింది. అనంతరం మాట్లాడిన సన్ ప్రీత్ సింగ్, వరంగల్ పోలీసులు అధికారులను ఎప్పటికీ గుండెల్లో నిలుపుకుంటారని అన్నారు. కమిషనరేట్‌లో ప్రతి అధికారి, సిబ్బంది సహకారం మరువలేనిదని, సమన్వయంతో పనిచేయడం వల్ల శాంతిభద్రతల్లో మంచి ఫలితాలు వచ్చాయని తెలిపారు. వరంగల్‌తో తనకు ఏర్పడిన అనుబంధం జీవితాంతం గుర్తుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు ధార కవిత, రాజమహేంద్ర నాయక్, అదనపు డీసీపీలు సురేష్ కుమార్, శ్రీనివాస్, ప్రభాకర్ రావు, బాలస్వామి, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

